RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY | తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 50 ISSUE NO : 50 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శుక్రవారం, ఆగస్టు, 8, 2025 Friday, August, 8, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## మనకు అమృతం దక్కొచ్చు

**ట్రంప్ టారిఫ్ ల పెంపుపై ఆనంద్ మహీంద్రా**

**- సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకోవాలన్న ఆనంద్ మహీంద్రా**

**దిల్లీ:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంగా భారత్ పై సుంకాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50 శాతానికి పెంచారు. ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ పరిణామాలపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ నుంచి టారిఫ్ ల రూపంలో ఎదురైన సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకోవాలని ఆనంద్ మహీంద్రా అన్నారు. దీని కోసం భారత్ రెండు బలమైన అడుగులు వేస్తే... సుంకాల మథనంలో మనకు అమృతం దక్కే అవకాశం ఉందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ట్రంప్ ప్రారంభించిన సుంకాల యుద్ధం కారణంగా అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నట్టు కనిపిస్తోందని ఆనంద్ మహీంద్రా అన్నారు.



## మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

**- వారికి నష్టాన్ని కలిగించే విషయంలో రాజీపడబోం**

**- ట్రంప్ సుంకాలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక**

**- స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగం**

న్యూఢిల్లీ, : భారత్ తన అవసరాలు, ప్రజయోజనాల విషయంలో ఎలాంటి రాజీపడబోదని, ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిళ్లకో లొంగి నడుచుకునేందుకు సిద్దంగా లేదన్నారు. రష్యా చమురును కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై సుంకాలను రెట్టింపు చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటివరకు ఉన్న 25శాతం సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు- ప్రకటించారు. ఈ పరిణామాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు.



## మనమూ తగ్గేదేలే అనాల్సిందే

**- ఎంపి శశిథరూర్ వెల్లడి**

న్యూఢిల్లీ,ఆగస్ట్7 : భారత్‌పై ట్రంప్ 50 శాతం సుంకం విధించారు. ఆగస్టు 27 నుంచి కొత్త టారిఫ్ అమల్లోకి రానుంది. కొత్త టారిఫ్ కారణంగా పలు రంగాలు ఘోరంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తున్నాయి. మొట్టమొదటిగా వస్త్రాలు, ఆటో రంగం, సముద్ర ఫుడ్‌పై తీవ్ర ప్రభావం పడనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌పై కాంగ్రెస్ ఎంపీ శశథరూర్ స్పందించారు. ట్రంప్ విధించిన సుంకాలకు భారత్ కూడా ప్రతీకారం తీర్చుకోవాలని సూచించారు. అమెరికాతో చర్చలు ఫలించకపోతే అమెరికా దిగుమతులపై కూడా 50 శాతం సుంకాలు విధించాలని.. అప్పుడే ట్రంప్ దిగొస్తారని పేర్కొన్నారు. అయినా మనపై ట్రంప్ ఎందుకు అంత కోపంగా ఉన్నారో తెలియడం లేదన్నారు. చైనాకు 90 రోజులు గడువు ఇచ్చారని.. మనకు మాత్రం 21 రోజులు మాత్రమే ఇచ్చారని గుర్తుచేశారు.



## చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

**చేనేత ఉపాధి మాత్రమే కాదు... వారసత్వ కళ**

**పీపుల్స్ ప్లాజాలో చేనేత వస్త్రప్రదర్శనను ప్రారంభిచిన తుమ్మల**

హైదరాబాద్,తెలంగాణ దిశ: చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, అదేవిధం గా జియో ట్యాగింగ్ లో కూడా మనమే ముందున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. చేనేత అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాదు అని, భారతీయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. ఇది తరతరాలుగా వారసత్వంగా అందిన హస్తకళ. ఈ కళను పరిరక్షించడం బాధ్యత మనందరి మీద ఉందన్నారు.



## బిసి బిల్లును వెంటనే ఆమోదించండి

- 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఆర్డినెన్స్
- బిసిలపై చిత్తశుద్దిని నిరూపించుకోండి
- రాష్ట్రపతిని నేరుగా కలసి విన్నవిస్తాం
- బిజెపి, బిఆర్ఎస్‌ల కితాబు అవసరం లేదు
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ, : బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును కేంద్రం వెంటనే ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో మీడియాతోమాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ 42శాతం ఇవ్వాలన్నది తమ కమిట్మెంటని అన్నారు. రిజర్వేషన్ సాధనకోసం తాము చేయాల్సింది చేశామని చెప్పారు. కులగణన, రిజర్వేషన్ల సాధనలో తమ చిత్త శుద్ధిని ఎవరు శంకించలేరన్నారు. రాష్ట్ర ప్రభుత్వంగా అన్ని విధాల పక్రియ పూర్తి చేశామన్న రేవంత్.. ప్రస్తుతం బీసీల రిజర్వేషన్ అంశం కేంద్రం పరిధిలో ఉ ందన్నారు. కేంద్రం, బీజేపీ కోర్టులో రిజర్వేషన్ల అంశం ఉందన్నారు. వాళ్లకు నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. కేంద్రంపై ఒత్తిడి పెంచడం కోసంబీసీలకు న్యాయమైనా వాటా కోసమే తమ పోరాటమని సీఎం రేవంత్ చెప్పారు. జంతర్ మంతర్ వేదికగా తమ వాణిని బలంగా వినిపించామన్నారు. జంతర్ మంతర్ ధర్నాపై బీజేపీ, బీఆర్ఎస్ నేతల విమర్శలు విడ్డూరమన్నారు. తమ కమిట్ మెంట్ కు వాళ్ల సర్టిఫికేట్ అవసరం లేదని వ్యాఖ్యానించారు రేవంత్. ప్రజలను అబద్ధపు మాటలు చెప్పి మభ్యపెట్టబోమని... అది తమ నైజం కాదన్నారు. బీసీ లకు రాహుల్ ఇచ్చిన మాటను అమలుచేడమే తమ టార్గెట్ అని తెలిపారు.




## జస్టిస్ యశ్వంత్‌వర్మకు చుక్కెదురు

**పిటిషన్‌ను కొటటేసిన సుప్రీం ధర్మాసనం**

**పార్లమెంట్‌లో అభిసంసనకు మార్గం సుగమం**

న్యూఢిల్లీ: అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మకు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తనపై నిర్వహించిన అంతర్గత దర్యాప్తు నివేదికను సవాలు చేస్తూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. తాజాగా సుప్రీంకోర్టు నిర్ణయంతో పార్లమెంట్‌లో ఆయనపై అభిశంసన చేపట్టేందుకు మార్గం సుగమమైంది. జస్టిస్ వర్మను విధుల నుంచి తొలగించాలని నాటి సీజేఐ సంజీవ్‌ఖన్నా రాష్ట్రపతి, ప్రధానికి సిఫార్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా జస్టిస్ వర్మ పిటిషన్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా,ఏజీ మాషితో కూడిన ధర్మాసనం వాదనలు విన్నది. అనంతరం జస్టిస్ వర్మ పిటిషన్‌ను సమర్థించలేమని తేల్చిచెప్పింది.



## సమస్యల సుడిగుండంలో గులాబీ దళపతి

హైదరాబాద్,తెలంగాణ దిశ: ఓటమి పాలైన తర్వాత జరిగిన వరుస పరిణా మాలు కేసీఆర్ కు పెద్ద తలనొ ప్పిగా మారాయి. ఓటమి షాక్ లో నుంచి తేరుకునే లోపే ప్ర మాదవశాత్తు పడి కాలు విరగ డం, తరువాత లిక్కర్ కేసులో కూతురు కవిత జైలు పాలు కావ డం, కొడుకు కేటీఆర్ కార్ రేసు కేసులో, తాను, తన మేనల్లుడు హరీష్ రావు కాళేశ్వరం కేసులో విచారణ ఎదుర్కోవాల్సి రావడం ఒక వంతైతే మరోవైపు ఇంట్లో అంతకలహాలు పార్టీలో లుకలు కలు కేసీఆర్ ను కలవరపెడుతున్నాయి. ఆధిపత్య పోరుతో అన్నా, చెల్లెలు మధ్య ఎవరికి నచ్చ చెప్పలేక, హెచ్చరించలేక సతమతమౌతున్నారు.



## వేములవాడ ఆలయానికి 693 కోట్లు...!

**కరీంనగర్,తెలంగాణ దిశ:** తెలంగాణ సర్కార్ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించింది. దక్షిణ కాశీగా పేరుగాంచిన ఈ ఆలయాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయనున్నారు. ఇందుకోసందాదాపు 693 కోట్ల రూపాయలు కేటాయించింది. ఈ మొత్తంతో భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ స్థలం, షాపింగ్ కాంప్లెక్స్ వంటి అనేక అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ పుణ్యక్షేత్రం రూపురేఖలు ఎలా మారనున్నాయో తెలియాలంటే కొన్నాళ్ల పాటు వేచి చూడక తప్పదు.



## కిషన్ రెడ్డి లాంటి వారి కుట్రలను సాగనివ్వం

**- బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతామన్న పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్,తెలంగాణ దిశ: బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ధర్నా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ధర్నా శిబిరానికి ఢిల్లీలోని పలువురు పార్టీ పెద్దలు తరలి వచ్చారు. కాసేపటి క్రితం ఢిల్లీలో మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్ల కోసం తుదివరకు పోరాడతా మని చెప్పారు.

# వ్యవసాయంలో బయోటెక్నాలజీ వినియోగం పెరగాలి

## - రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్‌లో వక్తల ఉద్ఘాటన



హైదరాబాద్, ఆగస్టు 7, (తెలంగాణ దిశ) :వ్యవసాయ రంగంలో బయోటెక్నాలజీ వినియోగాన్ని మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వక్తలు అభిప్రాయపడ్డారు. జన్యుపరివర్తన, జీన్ ఎడిటింగ్ వంటి ఆధునిక పద్ధతులు కీలకంగా ఉంటాయని నిపుణులు వివరించారు. వాతావరణ మార్పులు, తెగుళ్లు, దిగుబడులు వంటి సమస్యలను వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గురువారం బయోటెక్నాలజీ సాధనాల వినియోగంపై రాష్ట్ర స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. 'పంటల అభివృద్ధికి బయోటెక్నాలజీ వినియోగం, ముఖ్యమైన పురోగతులు' అనే అంశంపై జరిగిన ఈ సదస్సును ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బయోటెక్ కన్సార్టియం ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంయుక్తంగా నిర్వహించాయి. ఫెడరేషన్ ఆఫ్ సీడ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా మద్దతు ఇచ్చింది. ఈ సందర్భంగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్ఎం సుందరం మాట్లాడుతూ బయోటెక్నాలజీ ఆవిష్కరణలను అర్థం చేసుకోవడానికి, సమర్థవంతంగా ప్రజలకు వివరించడానికి, బాధ్యతగా అమలు చేయడానికి అధికారుల నుంచి పాలసీ మేకర్ల వరకు సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ గత కొన్ని దశాబ్దాలుగా వ్యవసాయ ఉత్పాదకతలో పురోగతి సాధించిందన్నారు. అయినా, భవిష్యత్తు అవసరాల కోసం భూమి విస్తీర్ణాన్ని పెంచడం కాకుండా, సాంకేతిక పురోగతిపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా బయోసీడ్స్ డివిజన్, డీసీఎం శ్రీరామ్ లిమిటెడ్ డాక్టర్ పరేష్ వర్మ మాట్లాడుతూ బయోటెక్నాలజీ అనేది తుది లక్ష్యం కాదన్నారు. కానీ స్థిరమైన వ్యవసాయం సాధించడానికి ముఖ్యమైన మార్గమన్నారు. జన్యు మార్పు ద్వారా తక్కువ ఎరువులు, తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే పంటలు సాధ్యమన్నారు. దీని వల్ల రైతులకు తక్కువ ఖర్చు అవుతుందన్నారు. పంటలు వాతావరణ మార్పులు, తెగుళ్లకు తట్టుకునేలా మారతాయని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు అయిన వాతావరణ మార్పులు, తెగుళ్ల, పోషక లోపాలు పరిష్కరించేందుకు ఇప్పుడు శాస్త్రవేత్తలకు జన్యు మార్పు, జీనోమ్ ఎడిటింగ్ అనే రెండు శక్తివంతమైన టెక్నాలజీలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ సందర్భంగా బయోటెక్ కన్సార్టియం ఆఫ్ ఇండియా లిమిటెడ్ చీఫ్ జనరల్ మేనేజర్ డాక్టర్ విభా ఆహుజా మాట్లాడుతూ శాస్త్రీయ అభివృద్ధిని ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు, విశ్వవిద్యాలయాలు, రైతు సముదాయాలతో చర్చలు జరపడం అవసరమని సూచించారు. దేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ ప్రయోగశాలల్లో చాలా పరిశోధనలు జరుగుతున్నాయన్నారు. అవన్నీ ప్రజలకు ఉపయోగపడాలంటే సమర్థవంతంగా అమలు చేసే మార్గాలు కావాలన్నారు. అందుకే ఇటువంటి వర్క్‌షాప్‌లు అవసరం ఎంతో ఉందన్నారు. బయోటెక్నాలజీ గురించి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దాన్ని బాధ్యతతో ఎలా ఉపయోగించాలో ప్రజలకు వివరించడంలో బయోటెక్ కన్సార్టియం ఇండియా లిమిటెడ్ ప్రధాన పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఐసీఏఆర్ సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాటన్ రీసెర్చ్ మాజీ డైరెక్టర్ డాక్టర్ వైజీ ప్రసాద్ మాట్లాడుతూ పరిశోధనల నుంచి విస్తరణ సేవల వరకు ఒక సమగ్ర దృక్పథాన్ని అవలంబించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. బయోటెక్నాలజీని వేరుగా చూసినంత మాత్రాన అది ఫలితం ఇవ్వదన్నారు. ఇది ఇప్పటికే ఉన్న వ్యవస్థల్లో ఎంతగా అనుసంధానం అవుతుంది?, మన సిబ్బందికి ఎంత సమర్థంగా శిక్షణ ఇస్తాం?, రైతుల సందేహాలను ఎంతగా తీర్చగలుగుతాం? అన్న దానిపై విజయం ఆధారపడి ఉంటుందన్నారు. వ్యవస్థపై రైతుల్లో నమ్మకం అత్యంత ఆవశ్యకమన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చలు జరిగాయి. ఈ చర్చలు పత్తి పంటల నుంచి జన్యు సవరణ పంటలపై ఉన్న నియంత్రణ విధానాల వరకు చేశారు. ఈ చర్చలో ఫీల్డ్ ట్రయల్స్ కు అనుమతుల ప్రక్రియను సరళతరం చేయాలని, రైతులు, ప్రజలతో కమ్యూనికేషన్ చేయడానికి కొత్త వ్యూహాలు అమలు చేయాలని అభిప్రాయపడ్డారు. వ్యవసాయ బయోటెక్నాలజీపై చర్చలు జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పాలసీ తీసుకున్నా బయోటెక్నాలజీని ఎంత వేగంగా, ఎంత విస్తృతంగా అమలు చేయాలో నిర్ణయించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదేనని చెప్పారు.




# ప్రమాదాల నివారణ కోసం జిల్లాలోని కర్మాగారాలను తనిఖీ చేయాలి

## ప్రమాదాల నివారణకు ఫ్యాక్టరీలలో భద్రతా వ్యవస్థలను మెరుగు పరచాలి

## రసాయన, ఔషధ కర్మా గారాలలో భద్రతపై అవగాహన





జిల్లాలోని పరిశ్రమలలో ప్రమాదాల నివారణ కోసం భద్రతా వ్యవస్థలను మెరుగుపరుచుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధిక గుప్తా సూచించారు. గురువారం తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్టరీల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో "హై రిస్క్ కేటగిరీ ఫ్యాక్టరీల స్వీయ ధ్రువీకరణ, జిల్లా స్థాయి కమిటీల ద్వారా ఫ్యాక్టరీల తనిఖీ" పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యంగా రసాయన, ఔషధ కర్మాగారాలలో భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాధిక గుప్తా మట్లాడుతూ సిగాచి పరిశ్రమలలో భారీ పేలుడు, అగ్ని ప్రమాదాల కారణంగా అధిక ప్రాణనష్టం సంభవించిందని చెప్పారు. ప్రభుత్వం కర్మాగారాలు, పరిశ్రమలు, బాయిలర్లు, కార్మిక, కాలుష్య నియంత్రణ బోర్డు, అగ్నిమాపక సేవల విభాగాలతో కూడిన జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా జిల్లాలోని కర్మాగారాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. మొదటి దశలోని రసాయన, ఫార్మా కర్మాగారాలను, తదుపరి దశల్లో ఇతర ప్రమాదకర కర్మాగారాలను సందర్శించాలని ఆమె ఆదేశించారు. ప్రమాదాలను నివారించడానికి ప్రస్తుత భద్రతా వ్యవస్థలను మెరుగుపరచాలని ఆమె యాజమాన్యాలను కోరారు. అంతేకాకుండా, ఫ్యాక్టరీ నిర్వహణతో సమన్వయంతో స్థానిక పారిశ్రామిక క్లస్టర్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె జిల్లా కమిటీని ఆదేశించారు. అన్ని వర్గాల పరిశ్రమలకు సరిపోయే వివిధ భద్రతా మాడ్యూళ్లను అభివృద్ధి చేయాలని ఆమె ఆదేశించారు. ఫ్యాక్టరీల డైరెక్టర్ వై. మోహన్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం భద్రతను అమలు చేయడంలో రాజీ పడకుండా ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. తనిఖీల సమయంలో యాజమాన్యాలకు ఎటువంటి వేధింపులు ఉండవని అన్నారు. భారీ నష్టాలను తగ్గించి, మానవ ప్రాణాలను కాపాడే చిన్న పెట్టుబడులతో అంతర్నిర్మిత భద్రతా వ్యవస్థలను అభివృద్ధి చేయాలని కూడా ఆయన అన్నారు. డ్రైలకు పేలుడు ఉపశమన ప్యానెల్‌లను ఏర్పాటు చేయడం, భద్రతా ఉపశమన వాల్వ్‌లు, రియాక్టర్లకు పగిలిపోయే డిస్క్‌లు వంటి ఏవైనా లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆయన యాజమాన్యాలకు సూచించారు. ఈ డ్రైవ్ కర్మాగారాల్లో అవగాహనను సృష్టిస్తుందని, భద్రతా వ్యవస్థలను మెరుగుపరుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఫ్యాక్టరీల యాజమాన్యాలలో భద్రతా అవగాహన కల్పించడానికి ఉద్దేశించబడిందని బాయిలర్స్ డైరెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. జిల్లా ఫ్యాక్టరీల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం. మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సమావేశం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. సీఐఐ, ఎఫ్ఐసిసి, ఐఎఫ్ టిసిసిఐ, ఐలా సభ్యులను, హై రిస్క్ ఫ్యాక్టరీల యాజమాన్యాలను స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బాయిలర్స్ డైరెక్టర్, కార్మిక, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, అగ్నిమాపక శాఖల అధికారులు, ఫ్యాక్టరీ యాజమాన్యాలు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి నోటీసులకు విలువ లేదా..!? : గగన్



ఏఎస్ రావునగర్, ఆగస్టు 07, (తెలంగాణ దిశ) :కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్ జై జవాన్ కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ షట్టర్లు ఖాళీ చేయాలని గత నెల 4వ తేదీన జిహెచ్ఎంసి అధికారులు ఇచ్చిన నోటీసులకు విలువ లేదా అని సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చి 30 రోజులు దాటిన తర్వాత జిహెచ్ఎంసి అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ ను సందర్శించి నిర్వాహకులను ఖాళీ చేయాలని కోరారని, కేవలం ఒక్క షట్టర్ కే తాళం వేసి వెళ్లిపోయారని అన్నారు. మిగిలిన 9 షెటర్లను ఎందుకు వదిలిపెట్టి పోయారని ప్రశ్నించారు. మిగిలిన వారికి 24 గంటల సమయం ఇచ్చామని స్పష్టం చేశారని, కానీ 24 గంటల సమయం పూర్తయిన అధికారులలో ఎలాంటి చలనం కనిపించడం లేదన్నారు.

# కాప్రా ఎల్లారెడ్డిగూడలో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను పరిశీలన



కాప్రా, ఆగస్టు 07, (తెలంగాణ దిశ) :కాప్రా ఎల్లారెడ్డిగూడలో గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రూ. 1.20 కోట్లతో నిర్మాణంలో ఉన్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్ఆర్ఐ కాలనీలో రూ. 56 లక్షలతో నిర్మాణంలో ఉన్న సిసి రోడ్డు పనులను రూ. 40 లక్షలతో సాకేత్ కాలనీ లో నిర్మాణలో ఉన్న స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను ఆయన పరిశీలించారు. కాప్రా సర్కిల్ డీఈ బాలకృష్ణ, నాయకులు నవీన్ గౌడ్, రవీందర్ పాల్గొన్నారు.


# మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లాలో శానిటరీ న్యాప్కిన్ తయారీ కేంద్రం





కుత్బుల్లాపూర్, ఆగస్టు 07, (తెలంగాణ దిశ) :మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లాలో శానిటరీ న్యాప్కిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మహిళా కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి స్పష్టం చేశారు. గురువారం మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కాలంబ, మహిళా కాంగ్రెస్ తెలంగాణ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు శానిటరీ న్యాప్కిన్ తయారీ కేంద్రాన్ని జిల్లాకు కేటాయిస్తున్నట్లు స్పష్టం చేశారని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రాజనోళ్ల లక్ష్మీ మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో దేశంలో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మేడ్చల్ జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినందుకు జిల్లాలో శానిటరీ న్యాప్కిన్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా మహిళలకు ఆర్థిక స్వాలంబన సాధించేందుకు దోహదపడుతుందన్నారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టిన అల్కాలంబ, మొగిలి సునీతరావులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిన మహిళ కాంగ్రెస్ నేతలకు ఆమె ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. తెలంగాణలోని ప్రభుత్వ ప్రజా పాలనలో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని అన్నారు. ఇందుకు ప్రభుత్వం అనేక రకాల పథకాలను ప్రవేశపెట్టి మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులతో పాటు మంత్రి వర్గానికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# పిల్లల్లో పేగు పురుగుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యల నివారణకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ






ఈ నెల 11, 18 తేదీలలో రెండు విడతలుగా జిల్లాలోజాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక . జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రాధిక గుప్తా అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమాగౌరి నులిపురుగుల నివారణ కార్యక్రమ ప్రాధాన్యతను వివరించారు. పిల్లల్లో సాధారణంగా కనిపించే పేగు పురుగుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యల నివారణకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. అల్బెండజోల్ మాత్రల ద్వారా పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఈ కార్యక్రమాన్ని ఈ నెల 11వ తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా రెండవ విడతగా ఈనెల 18న మాప్-అప్ డేగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడిల్లో చదువుతున్న పిల్లలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరోగ్య, పాఠశాల విద్య, మహిళ, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు అంగన్‌వాడి కేంద్రాలలో లక్షల మంది పిల్లలకి అల్బెండజోల్ మాత్రలు అందేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మాప్-అప్ డే ద్వారా మిగిలిన వారిని చేరవేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆరోగ్య, విద్య, మహిళా, శిశు సంక్షేమ శాఖల మధ్య కార్యాచరణాత్మక సమన్వయం, చొరవ అవసరమని టాస్క్‌ఫోర్స్ స్పష్టం చేసింది. జిల్లాలోని ప్రతి పిల్లవాడిని చేరుకోవడం ద్వారా గరిష్ట కవరేజీ సాధించాలనే లక్ష్యాన్ని ముందుంచారు. అంతేకాక నులిపురుగుల వ్యాప్తి నివారణలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నిఘాను బలోపేతం చేయడం, సమాచారం, విద్య, కమ్యూనికేషన్ చర్యలు, ప్రజల్లో అవగాహన కల్పించడం, పబ్లిక్ లొకేషన్లలో స్క్రీనింగ్ నిర్వహణ, ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్ల నుండి హెచ్ఎంఐఎస్ కు యాక్టివ్ రిపోర్టింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి ఉమాగౌరి సూచించారు.

# ఈ నెల 9న కుషాయిగూడ నుంచి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు




కుషాయిగూడ, ఆగస్టు 07, (తెలంగాణ దిశ) :ఏపీలోని 10 ప్రత్యేక పుణ్యక్షేత్రాల సందర్శించే విధంగా ప్రత్యేక ఆర్టీసీ సూపర్ లగ్జరీ పుణ్యక్షేత్రాల సందర్శన బస్సును ఏర్పాటు చేసినట్లు డిఎం మహేష్ కుమార్ తెలిపారు. అమరావతి, భీమవరం, పాలకొల్లు, అప్పనపల్లి, దాక్షారామం, పిఠాపురం, సామర్లకోట, కాకినాడ బీచ్, రాజమండ్రి, గోదావరిలను సందర్శించేందుకు ఒక్కరికి రూ. 2 వేలు ఛార్జీ నిర్ణయించారు. శనివారం సాయంత్రం ఏడు గంటలకు బయలుదేరి మంగళవారం ఉదయం 6 గంటలకు తిరిగి ఇక్కడికి చేరుకుంటుంది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ




కుత్బుల్లాపూర్, ఆగస్టు 07, (తెలంగాణ దిశ) :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపల్ శంభీపూర్ లోని కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు మంజూరు చేయించిన 12 చెక్కులను రూ. 4,16,500 లను లబ్ధిదారులకు బిఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ బుచ్చి రెడ్డి, కొర్ర శంకర్ నాయక్, సాయి యాదవ్, సుధాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పాల్పనూరి దర్శన్ రెడ్డి, ఆకుల బాబు, మల్లేష్, సాయి ముదిరాజ్, నిజాంపేట్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

Volume : 3 Issue No. 50 తెలంగాణ దిశ Friday, August, 8, 2025 శుక్రవారం, ఆగస్టు, 8, 2025

# సంపాదకీయం

## సుంకాలపై మౌనమేల?

ఆధిపత్య ధోరణికి అహంకారమూ, అరాచకమూ తోడైతే ఎలా ఉంటుందో– అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీరుతెన్నులను పరికిస్తే అర్థమవుతుంది. తాను అనుకుంటున్నట్టుగా ప్రపంచాన్ని నడిపించటానికి సుంకాల బెత్తం ఝుళిపించి, పెత్తనం చెలాయించాలని రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచీ పేట్రేగుతున్నాడు. అధిక సుంకాలు విధిస్తానని గత ఏప్రిల్‌లోనే ఇండియా, చైనా, బ్రెజిల్, మెక్సికో, కెనడా సహా 30 దేశాలను బెదిరించిన ట్రంప్ %ే% చైనా తదితర దేశాల నుంచి ఎదురు సుంకాలు గొంతెత్తటంతో– అమలుకు 90 రోజులు గడువంటూ మిన్నకున్నాడు. ఒకపక్క ఇండియా %–% అమెరికా మధ్య చర్చలు జరుగుతుండగానే– మన ఎగుమతులపై 25 శాతం సుంకాలను విధించటం, ఇది ఆగస్టు 1 నుంచే అమల్లోకి వస్తుందంటూ ఏకపక్షంగా ప్రకటించటం అమెరికా ఆధిపత్య ధోరణికి, ట్రంప్ అహంకార వైఖరికి నిదర్శనం. ఏదోవిధంగా మనదేశంపై తీవ్ర ఒత్తిడి తెచ్చి, తమ వాణిజ్య ప్రయోజనాలను సాధించాలన్నది అమెరికా వ్యూహం. దీనికి భారత్ నుంచి సరైన, దీటైన సమాధానం ఇవ్వటం చాలా అవసరం. కానీ, నోరు మెదపటానికి సైతం మన ప్రధాని మోడీ వెనకాడుతుండటం విచారకరం. ఏ దేశమైనా తాను ఉత్పత్తి చేసే సరుకులను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుంది. తనకు అవసరమైన వస్తువులను అనువైన ధరలకు ఇచ్చే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇది కనీస వ్యాపార సూత్రం. ఎక్కడి నుంచి ఎంతకు కొనాలో, సుంకాలు ఎంతెంత ఉండాలో ఏ దేశమూ ఏకపక్షంగా నిర్ణయించజాలదు. అమెరికా ధోరణి ఈ ప్రాథమిక నియమానికి భిన్నంగా ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే రష్యా అత్యంత చౌకగా ముడి చమురు, సహజ వాయువును సరఫరా చేస్తోంది. భారత్, చైనా తమ అవసరాలకు రష్యా నుంచి కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అనుంగు ఆయిల్ కంపెనీలకు ఇది నష్టదాయకంగా పరిణమించింది. దీంతో, రష్యాతో ఎలాంటి వాణిజ్య లావాదేవీలు జరిపినా ఊరుకునేది లేదని నెలరోజుల క్రితం అమెరికా హూంకరించింది. నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా తీవ్రమైన పరిభాషతో మన దేశాన్ని హెచ్చరించాడు. రష్యాతో వాణిజ్య వ్యాపారాలను వెంటనే నిలిపేయాలని, లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవల్సి వస్తుందని బెదిరింపులకు తెగించాడు. ఒక సర్వ సత్తాక స్వతంత్ర దేశాన్ని ఇలా బెదిరించటానికి అతడికున్న దన్నేమిటి? ఒకపక్క మోడీ తానే ట్రంప్‌కు ప్రియమైన మిత్రుడైనట్టు పోజులిస్తుంటే– అమెరికా నుంచి ఈ తరహా పరోక్ష, ప్రత్యక్ష అదిలింపులూ, ఒత్తిళ్లలో అర్థమేమిటి? వెన్నెముక ఉన్న ఏ ప్రభుత్వమైనా ఇలాంటి ధోరణులపై తక్షణం స్పందించాలి. అవసరం లేని అంశాలపై రాద్ధాంతాలు చేసిబీ ఆత్మగౌరవానికి, సార్వభౌమత్వానికి భంగం వాటిల్లే విషయాలపై మాట్లాడకుండా మిన్నకుండడం సమంజసం కాదు. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' నినాదం తలకెత్తుకున్న ట్రంప్.. ముంచుకొస్తున్న ఆర్థికమాంద్యం నుంచి తప్పించుకోవటానికి అధిక సుంకాలు విధించటం, యుద్ధాయుధ అమ్మకాలను పెంచటం ఓ గొప్ప పరిష్కారంగా ఎంచుకొని ఆ దిశగా పావులు కదుపుతున్నాడు. దరిమిలా విస్తారమైన అవకాశమున్న మనదేశంలోకి తమ వ్యవసాయ, డైరీ ఉత్పత్తులతో ముంచెత్తాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెస్తోంది. మోడీ ప్రభుత్వం ఆ ఒత్తిళ్లకు తలొగ్గి, ఇప్పటికే లక్షల కోట్ల విలువైన ఆయుధాల కొనుగోలుకు, చమురు దిగుమతికి అంగీకరించింది. మరింత వాణిజ్య చొరబాటుకు ట్రంప్ పరివారం మంత్రాంగం నడుపుతోంది. వ్యవసాయ, పాల ఉత్పత్తులు, ఔషధ రంగాల్లోకి తన కార్పొరేట్ మద గజాలను దించాలని ప్రయత్నిస్తోంది. ఈ పన్నాగంతోనే తీవ్ర ఒత్తిళ్లకు, పెత్తందారీ పోకడలకు దిగుతోంది. అమెరికా అభీష్టానికి అనుకూలంగా తలూపితే మన వ్యవసాయ, పాడి పరిశ్రమ రంగాలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. పెట్రో ధరలు పెచ్చు పెరిగి, నిత్యావసరాలపైనా ఆ భారం పడుతుంది. ఇప్పటికే నిరుద్యోగం, అల్పాదాయాలు, అధిక ధరలతో సతమతమవుతున్న దేశ ప్రజానీకానికి ఇది మరింత దుర్భర స్థితిని కలిగిస్తుంది. కాబట్టి– మోడీ ప్రభుత్వం దేశ సార్వభౌమత్వాన్ని నిలబెట్టేలా అమెరికాకు గట్టి సమాధానం చెప్పాలి. దేశ ప్రగతికి, ప్రజలకు నష్టం కలిగించే వాణిజ్య ఒప్పందాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించకూడదు. నష్టదాయక ఒప్పందాలూ, కష్టకారక లొంగుబాట్లూ వద్దంటూ ప్రజలూ గొంతెత్తాలి!

## జీఓ ప్రకారం హిందూ స్మశాన వాటికకు మరో రెండు ఎకరాల భూమి తక్షణమే కేటాయించాలి : బిజెపి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 07, (తెలంగాణ దిశ)** :ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం హిందూ స్మశాన వాటికకు మరో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని బిజెపి నేతలు కోరారు. ఈ మేరకు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి నిజాంపేట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ప్రగతి నగర్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి బాచుపల్లి అధ్యక్షులు ప్రసాద్ రాజు లు మాట్లాడుతూ 2017 లో బాచుపల్లి మండలం ఏర్పడినప్పుడు స్మశాన వాటిక కోసం పది ఏకరాల భూమిని ప్రగతి నగర్, నిజాంపేట్, బాచుపల్లిలకు కేటాయిస్తూ జీఓను జారీ చేశారని గుర్తు చేశారు. ఈ జీఓను మారుస్తూ 2023లో మత ప్రాతిపదికన మూడు మతాలకు ఒక్కో మతానికి 3.20 గుంటల భూమిని కేటాయిస్తామని ప్రకటించారని వారు తెలిపారు. కానీ ఇందులో హిందూ స్మశాన వాటిక కోసం కేవలం 1.20 గుంటల భూమిని మాత్రమే కేటాయించారని అన్నారు. హిందువులకు కేటాయించిన 1.20 గుంటల భూమి స్వాగతిస్తున్నామని వారు తెలిపారు మరో రెండు ఎకరాల భూమిని కేటాయించాలని అనేక విధాలుగా ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తులు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మూడు మతాలకు సమానంగా భూములను కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా హిందువులకు మరో రెండు ఎకరాల భూమిని తక్షణమే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేటాయిస్తానని ప్రకటించిన మరో రెండు ఏకరాలతో పాటు జనాభా ప్రాతిపదికన అవసరమైన మరింత స్థలాన్ని హిందూ స్మశాన వాటికకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## భూ భారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

### మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 07, (తెలంగాణ దిశ)** :భూ భారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం భూ భారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పరిష్కార దిశలో భాగంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కీసర, ఘట్కేసర్ మండలాలలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ భూ భారతి ఆన్ లైన్ ద్వారా, రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుదారులు ఇచ్చిన దరఖాస్తులు



ఎంత వరకు పరిష్కారమయ్యాయని క్షుణ్ణంగా పరిశీలించారు. దరఖాస్తుల పరిష్కారానికి అవుతున్న జాప్యానికి గల కారణాలను పరిశీలించారు. పరిష్కారానికి అవసరమైన సలహాలు, సూచనలను అధికారులకు అందించారు. సాంకేతిక పరమైన ఇబ్బందులు ఉంటే వెంటనే క్లియర్ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఆన్ లైన్ లో మ్యానువల్ గా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను, తీసుకున్న చర్యలను పరిశీలించారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ :

### - కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 07, (తెలంగాణ దిశ)** :లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక హన్మంత్ రెడ్డిని సంప్రదించారు. దీంతో వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం పలువురు లబ్ధిదారులకు చెక్కులను మంజూరు చేయించారు. ఇందులో భాగంగా భౌరంపేట్ వాసి దుడ్డు నర్సింగ్ రావుకు రూ. 30 వేలు, 126– డివిజన్



జగద్గిరిగుట్ట వాసి సర్వేపల్లి పద్మకు రూ. 60 వేలు, బాచుపల్లి వాసి పద్మజ డిక్కలకు రూ. 60 వేలు, 132 డివిజన్ సుచిత్ర వాసి నరెడ్ల మధుసూదన్ రెడ్డికి రూ. 60 వేలు, బాచుపల్లి వాసి కమ్మని దామోదర్ కు రూ. 20 వేల విలువగల ఎన్ఓసి పత్రాలు, చెక్కుల అందజేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయం పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 07, (తెలంగాణ దిశ)** :జగద్గిరిగుట్ట డివిజన్ బీరప్ప నగర్ లోని పోచమ్మ దేవాలయం పునః నిర్మాణ పనులల్లో భాగంగా బిఆర్ఎస్ ఎల్ పి విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై దేవాలయ పునః నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచమ్మ అమ్మ వారి దయతో దేవాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి కావాలని ఆకాంక్షించారు. అమ్మ దయ ఉంటే అన్ని ఉన్నట్లేనని, అన్న దయతో



ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, బీరప్ప నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు శేఖర్, సత్యనారాయణ యాదవ్, కోశాధికారి సుధాకర్, శ్రావణ్ కుమార్, కార్యనిర్వాహ కార్యదర్శిలు అనంతరెడ్డి, రామచంద్రయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ఉపేందర్ రెడ్డి, గోపాల్ రావు, సంపత్, వెంకట్ రెడ్డి, వెంకటెష్, హరినాథ్ రావు, సుధాకర్, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆజమ్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## షట్టర్ల స్వాధీనానికి సోషల్ మీడియా వేదికగా "ఎదురుచూపు" ప్రచారం

**ఏఎస్ రావునగర్, ఆగస్టు 07, (తెలంగాణ దిశ)** :కాప్రా జై జవాన్ కాలనీలో జిహెచ్ఎంసి కి చెందిన పది కమర్షియల్ షట్టర్లను ప్రభుత్వం ఎప్పుడు స్వాధీనం చేసుకుంటుందో స్పష్టం చేయాలని కోరుతూ సోషల్ మీడియా వేదికగా "ఎదురుచూపు" పేరుతో ప్రచారం ప్రారంభించినట్లు సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ తెలిపారు. ఈ విషయంలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గురువారం ఈ తరహా ప్రచారానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. షటర్లు స్వాధీనం చేసుకునే వరకు పోరాటం చేస్తానన్నారు.




## విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకోవాలి

### - బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 07, (తెలంగాణ దిశ):** సూరారం డివిజన్ సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉజ్వలంగాతీర్చిదిద్దుకోవడంలో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో కీలక మని, అధునాతన పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ను విద్యార్థు లు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు వారికి కంప్యూటర్ పరిజ్ఞానాన్నిపెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు బాలేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ క్రింద ... ఏటా రూ. 6 వేల ఆర్థిక సహాయం

### పాలకుర్తి మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్....




**కమాన్ పూర్,తెలంగాణ దిశ:** పాలకుర్తి మండలంలోని పూర్తి వ్యవసాయ పట్టాదా రులు సంఖ్య సుమారు 8647 మంది గాను 3724 మంది రైతులకు కిసాన్ నిధులకు అర్హులు ఇట్టి అర్హులైన రైతులకు ఒక్కొక్కరికి ఆగస్టు 2న రూ.2 వేలు నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేయనున్నట్లు వ్యవసాయ అధికారి ఒక ప్రకటన లో వెల్లడించారు ,ఇందుకు గాను 20వ విడతలో మన మండలం లో రూ.74.48 లక్షలు నగదు మన రైతులకు నేరుగా ఖాతా లో పంపిణీ చేయనున్నారు అని వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకం ఫిబ్రవరి 2, 2019లో ప్రారంభించారు ,ఈ పథకం కింద అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.6 వేల ఆర్థిక సాయం అందజేస్తారు. ఈ నిధులు నాలుగు నెలలకు ఒకసారి రూ.2 వేల చొప్పున మూడు విడతల్లో డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డీబీటీ) ద్వారా రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు స్పష్టం చేశారు. ఈ పథకం అందరూ పొందలేరు ఉదాహరణకు ప్రభుత్వ ఉద్యోగులు (ప్రస్తుత లేదా పదవీ విరమణ),రాజ్యాంగ పదవులు నిర్వహిస్తున్న (గత మరియు ప్రస్తుతం ) ,ఆదాయపు పన్ను చెల్లింపుదారులు,నెలవారీ పిఎఫ్ కట్టింగ్ కలిగిన ఉద్యోగులు, రూ.10,000 కన్నా ఎక్కువ పెన్షన్ పొందేవారు,డాక్టర్లు, ఇంజనీర్లు, సిఏలు లాంటి నిపుణులు,ఆధార్ తో లింక్ చేయని బ్యాంకు ఖాతాలు ఉన్నవారు అర్హులు కారని తెలిపారు .అలాగే ఈ పథకం పొందుతున్న రైతుల ఈబి కేవైసీ పూర్తి చేయకుంటే ,ఆధార్ కార్డు బ్యాంకు ఖాతాకు లింక్ చేయని లేదా రికార్డులు అసంపూర్ణంగా ఉన్నవారికి ఫార్మర్ రిజిస్ట్రీ/రైతు గుర్తింపు కార్డు ఇంకా నమోదు చేసుకొని వారు ఈసారి కూడా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ పథకం వర్తించదని స్పష్టం చేశారు.ముఖ్యంగా పీఎం కిసాన్ అర్హత మరియు డబ్బు జమ విష యలు కేవలం మీ దగ్గర ఉన్న వ్యవసాయ విస్తరణ అధికారులు / లను మాత్రమే సంప్రదించి నేరుగా మీ సందేహాలు నివృత్తి చేసుకోండి అలాగే మన పాలకుర్తి మండలంలో మూడు క్లస్టర్లలో ని రైతువేదికల నందు విస్తరణ అధికారులు లను సంప్రదించి మండల రైతులు తమ గ్రామాలకు సంబంధించిన ఫార్మర్ రిజిస్ట్రీ / రైతు గుర్తింపు కార్డు కొరకు నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము.పాలకుర్తి రైతు వేదిక ఏ ఈ ఓ – బి.శశిధర్ – 7569945212. పుట్నూర్ రైతు వేదిక ఏఈ ఓ ఎం.యోజన – 7569940336. కుక్కల గూడూరు రైతు వేదిక ఏ ఈ ఓ జే .సుష్మ –7569948391 లను సంప్రదించాలని ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు.

# వెయ్యి పడకల టీమ్ ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన





**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 07, (తెలంగాణ దిశ)** :అల్వాల్ లోని వెయ్యి పడకల టీమ్స్ ఆసుపత్రి నిర్మాణం పనులను గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పరిశీలించారు. ఎప్పటి వరకు నిర్మాణం పూర్తవుతుందని, ఇంకా ఎంత పని పెండింగ్ లో ఉందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ కాలేజీ ఎక్కడ నిర్మిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పరిపాలన పరమైన అనుమతుల కోసం సంబంధిత కార్యదర్శులతో మాట్లాడుతానని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి ఏడు అంతస్తులలో నిర్మాణం జరుగుతుందని, డిసెంబర్ 2026 వరకు పూర్తవుతుందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. అదే విధంగా ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన భారీ వైద్య పరికరాలు అమర్చేందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో రాములు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 07, (తెలంగాణ దిశ) :అల్వాల్ లోని వెయ్యి పడకల టీమ్స్ ఆసుపత్రి నిర్మాణం పనులను గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పరిశీలించారు. ఎప్పటి వరకు నిర్మాణం పూర్తవుతుందని, ఇంకా ఎంత పని పెండింగ్ లో ఉందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ కాలేజీ ఎక్కడ నిర్మిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.

పరిపాలన పరమైన అనుమతుల కోసం సంబంధిత కార్యదర్శులతో మాట్లాడుతానని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి ఏడు అంతస్తులలో నిర్మాణం జరుగుతుందని, డిసెంబర్ 2026 వరకు

పూర్తవుతుందని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ కు వివరించారు. అదే విధంగా ఆసుపత్రి నిర్వహణకు అవసరమైన భారీ వైద్య పరికరాలు అమర్చేందుకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ ఎమ్మార్వో రాములు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 07, (తెలంగాణ దిశ):**
దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డికి సమర్పించడం వినతిపత్రంలో కోరారు. బాచుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయనను కలిసి మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# కేబినెట్ లోకి ఎమ్మెల్సీ గ్రీష్మ..?



**కడప,,తెలంగాణ దిశ:** ఏపీలో మంత్రివర్గ విస్తరణ పై రకరకాల చర్చ నడుస్తోంది. జూనియర్లను తప్పించి సీనియర్లకు అవకాశం ఇస్తారని ప్రచారం జరుగుతోంది. విపక్ష వైసిపిని ఎదుర్కోవడంలో మంత్రులు వెనుకంజలో ఉన్నారని సీఎం చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు టాక్ నడుస్తోంది. అందుకే ఓ నలుగురు మంత్రులను తప్పించి.. ఫైర్ బ్రాండ్లను క్యాబినెట్ లోకి తీసుకుంటారని గత కొంతకాలంగా విస్తృతమైన చర్చ నడుస్తోంది. అయితే ఈ ప్రచారాన్ని తెలుగుదేశం పార్టీ ఖండించింది. అయితే సాధారణంగా తెలుగుదేశం పార్టీలో ఒక ఆనవాయితీ కొనసాగుతూ వస్తోంది. ఏదైనా అంశంపై లీకులు ఇచ్చి.. ప్రచారం జరిగేలా చేస్తారు. దానిపై వచ్చే ఫీడ్ బ్యాక్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటారు.

ఇప్పుడు మంత్రివర్గ విస్తరణకు సైతం చంద్రబాబు మొగ్గు చూపిన నేపథ్యంలో రకరకాల చర్చ అయితే సాగుతోంది. అయితే ఈసారి శాసనమండలి నుంచి మంత్రివర్గంలోకి ఒకరిద్దరిని తీసుకుంటారని తెలుస్తోంది. అదే జరిగితే ఎవరికి ఇస్తారు అనేది ఇప్పుడు ప్రశ్న. 2014లో అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీ. ఆ సమయంలో చంద్రబాబు సీనియర్ నేతలను మంత్రులుగా తీసుకున్నారు. యనమల రామకృష్ణుడు తో పాటు పొంగూరు నారా యణ ఎమ్మెల్సీలుగా ఉండేవారు. వారిని క్యాబినెట్ లోకి తీసుకున్నారు చంద్రబాబు. ఇద్దరూ సీనియర్ నేతలే. టిడిపి ఆవిర్భావం నుంచి యనమల రామకృష్ణుడు సేవలందిస్తూ వచ్చారు. ఒక్కసారి మాత్రమే స్పీకర్ గా పని చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన ప్రతిసారి మంత్రి అవుతూ వచ్చారు. అయితే 2014 ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. ఎమ్మెల్సీగా ఉండగా మంత్రివర్గంలోకి తీసుకున్నారు. మరోవైపు పార్టీకి విస్తృత సేవలు అందించినందుకు నేరుగా మంత్రివర్గంలోకి నారాయణను తీసుకొచ్చారు. తరువాత ఎమ్మెల్సీ ని చేశారు.అయితే ఈసారి టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. కానీ శాసనమండలి నుంచి ఎవరిని క్యాబినెట్లోకి తీసుకోలేదు. యనమల రామకృష్ణుడు ఎమ్మెల్సీగా ఉన్నా ఆయనను పరిగణలోకి తీసుకోలేదు. మంత్రివర్గం విషయంలో అసలు శాసనమండలిని టచ్ చేయలేదు. అయితే 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అప్పట్లో ఎమ్మెల్సీగా ఉన్న మోపిదేవి వెంకటరమణను మంత్రిని చేశారు జగన్. అయితే కొద్ది కాలానికి ఆయన రాజ్యసభకు నామినేట్ అయ్యారు. అప్పట్లో ఎమ్మెల్సీల జోలికి వెళ్లలేదు. ఎమ్మెల్యే లక్కీ అవకాశం ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే ఇప్పుడు చంద్రబాబు కూడా శాసనమండలి జోలికి వెళ్లకుండా క్యాబినెట్ కూర్పును పూర్తి చేశారు. అయితే ఈసారి విస్తరిస్తే మాత్రం శాసనమండలి నుంచి ఒకరిద్దరిని తీసుకునే అవకాశం కనిపిస్తోంది. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ధీటుగా సమాధానం చెప్పే యువ నేతలకు అవకాశం ఇస్తారని కూడా తెలుస్తోంది. ఆ లెక్కన శాసనమండలిలో కావలి గ్రీష్మ ఉన్నారు. ఆమె సీనియర్ నాయకురాలు ప్రతిభా భారతి కుమార్తె. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరుపై ఓ రేంజ్ లో విరుచుకుపడతారు అన్న పేరు ఉంది. గతంలో మహానాడు వేదికగాఏకంగా తొడ గొట్టి మాట్లాడారు. చంద్రబాబు దృష్టిని ఆకర్షించ గలిగారు. మొన్నటి ఎన్నికల్లో ఆమె ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. కానీ సమీకరణలో భాగంగా చంద్రబాబు అవకాశం ఇవ్వలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమెకు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి దక్కింది. కొద్ది రోజులకే ఎమ్మెల్సీ అయ్యారు. ఆమెను మంత్రివర్గంలోకి తీసుకుంటే దూకుడుగా వ్యవహరిస్తారని చంద్రబాబు ఆలోచన చేస్తున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఆమూడు జిల్లాలకు మహర్దశ

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ:** విశాఖ నగరం శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఏపీకి ఆర్థిక రాజధానిగా మారుతోంది. ముఖ్యంగా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖ నగరం అభివృద్ధి పట్టాలెక్కుతోంది. రాష్ట్రంలో గమ్య నగరంగా విశాఖకు పేరు ఉంది. జాతీయస్థాయిలో పర్యాటకంగా మంచి గుర్తింపు ఉంది. సువిశాల సముద్రతీరం.. ఆపై మన్యం ఈ జిల్లా సొంతం. అయితే విశాఖను ఐటీ హబ్ గా మార్చాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వాణిజ్య వ్యాపార రంగాల్లో అగ్రగామిగా ఉంచేందుకు ఏర్పాటు చేస్తోంది. అందుకు విశాఖ మహా ప్రాంత అభివృద్ధి సంస్థ ( వి.ఎం.ఆర్.డి.ఏ ) మంచి ప్రయత్నాలు చేస్తోంది. విశాఖ నగరం అంటే ఒక్కటి కాదు. పక్కనే ఉన్న విజయనగరం, అనకాపల్లి, ఆపై అల్లూరి సీతారామరాజు జిల్లాలను కలుపుకుంటూ ఎన్నో మంచి పథకాలకు శ్రీకారం చుడుతోంది విఎంఆర్డిఎ. అభివృద్ధి చెందుతున్న నగరం కాబట్టి.. విశాల ప్రయోజనాలు, భవిష్యత్ అవసరాలను తీర్చుతూ నగర ప్రణాళిక వేస్తోంది కూటమి ప్రభుత్వం.నగరంలో ఎన్ఏడి జంక్షన్ వద్ద రాష్ట్రంలోనే అతిపెద్ద ఫ్లైఓవర్ ఉంది. అయితే నగరంలో పెరుగుతున్న వాహనాలు, ప్రయాణికుల దృష్ట్యా.. సమీపంలోని కాకాని నగర వద్ద మరో భూగర్భ వంతెన నిర్మించాలని వి ఎంఆర్ డి ఏ నిర్ణయించింది. ఎన్ఏడి వైపు నుంచి వచ్చే వాహనా లు నేరుగా వెళ్లేలా ఈ వంతెన నిర్మిస్తే.. కింది నుంచి వెళ్లే వారికి సులభంగా ఉంటుంది. అందుకే రూ.12.50 కోట్ల రూపాయల వ్యయంతో ఈ వంతెన నిర్మాణం చేపడుతున్నారు.

# దట్టమైన అడవిలో అడుగు పెట్టిన ఆర్టిస్ట్ లావణ్య..

## ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలే ఎక్కువ మక్కువ
## మోడ్రన్ కల్చర్ కాదు.. ప్రకృతి అందాలే ముఖ్యం




**కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆధ్యాత్మిక చిత్రాలను చిత్రీకరించడమే లక్ష్యం : లావణ్య**

భువనగిరి పట్టణానికి చెందిన నామోజు లావణ్య 26 బీఎస్సీ కంప్లీట్ చేసి చిత్రకారి ణిగా అవతారం ఎత్తింది. అఖండ భారత దేశంలోని ఎన్నో ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలు న్నాయి. పుణ్యక్షేత్రాలను ఒక్కసారిగా అంతా తన కళ్ళతో స్కానింగ్ చేసి గుడి గోపురంతో పాటు ఆ చుట్టుపక్కల దృశ్యాల ను యధావిధిగా చిత్రీకరిస్తుంది.. ఈ మధ్యకాలంలో భద్రాచల సీతారామచ ంద్రస్వామి వారి దేవాలయాన్ని చిత్రీకరించి ఆలయ ఈఓ రమాదేవికి ఆ చిత్రపటాన్ని అంద జేసింది. ఆగస్టు 9వతారీఖున అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆది వాసి ప్రాంతాల ను సందర్శించి వారి జీవన శైలిని చిత్రీకరించి మంత్రి సీతక్కకు ఆ యొక్క చిత్రపటాన్ని అందజేయనుంది.

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 07, (తెలంగాణ దిశ) :**
మోడ్రన్ కల్చర్ కు అలవాటు పడిన తరుణంలో ప్రకృతి అందాలకు కాపాడుకోవడం అందరి బాధ్యత అని భద్రాచలం ఏజెన్సీలోని కొండి వాయి ఆదివాసీ గిరిజనుల జీవన శైలిని ప్రతిబింబించేలా ఆర్ట్ పెయింట్ వేస్తూ ఆకట్టుకుంటుంది లావణ్య. ఏజెన్సీలో ఎటు చూసినా చెట్లు, గుట్టలు, మధ్యలో ఆదివాసీల ఇళ్లు. స్వచ్ఛమైన గాలి కల్మషం లేని ఆదివాసీల జీవన విధానాన్ని కళ్లకు కట్టినట్లు పెయింట్ ఆర్ట్ వేసిన జ్ఞాపికను ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మంత్రి సీతక్కకు అందజేయనున్నట్లు ఆర్టిస్ట్ లావణ్య తెలిపారు. ప్రకృతి అందాలతో పాటు ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ మోడ్రన్ జనరేషన్ వాళ్ళు ఆదివాసీ జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలన్నారు. ప్రకృతికి దగ్గరగా జీవించే ఆదివాసీల మౌలిక సమస్యలు పరిష్కరించి సంస్కృతి, సాంప్రదాయా లను భవిష్యత్ తరాలకు అందించే దిశగా అభివృద్ధి పరచాలని మంత్రి సీతక్కను కోరనున్నట్లు చెప్పారు.



# ఫ్యూచర్ సిటీకి గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు



**హైదరాబాద్,తెలంగాణ దిశ:**తెలంగాణలో 'ఫ్యూచర్‌సిటీ'కి అనుసంధానంగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణం ప్రారంభం కానుంది. ఓఆర్ఆర్ నుండి ఆర్ఆర్ఆర్ వరకు 41.5 కిలోమీటర్ల ఈ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డును రెండు దశల్లో నిర్మిస్తారు. మొత్తం రూ.4,621 కోట్లతో నిర్మించే ఈ రోడ్డు వల్ల మహేశ్వరం, ఇబ్రహీంపట్నం వంటి ప్రాంతా ల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయి. 100 మీటర్ల వెడల్పు, మెట్రో కోసం రిజర్వ్ చేసిన స్థలం దీని ప్రత్యేకతలు. ఈ ప్రాజెక్టుతో ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.తెలంగాణ ప్రభుత్వం భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ సౌత్ పార్ట్‌లో దాదాపు 30 వేల ఎకరాల్లో ప్రతిష్టాత్మకంగా ఈ నగరాన్ని నిర్మిస్తున్నా రు. అందులో భాగంగా ఔటర్ రింగు రోడ్డు.. రీజినల్ రింగు రోడ్డును కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారు. ఆ రహదారికి తాజాగా మార్గం సుగమమైంది. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సమీపంలోని రావిర్యాల నుంచి రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగంలోని ఆమనగల్లు వరకు నిర్మించనున్న ఈ రహదారి నిర్మాణ పనులకు సంబంధించి తాజాగా టెండర్లు ఖరారయ్యాయి. దీనికి 'రతన్ టాటా రోడ్డు' అని నామకరణం చేయడం విశేషంఈ మొత్తం 41.5 కిలోమీటర్ల రహదారిని రెండు దశల్లో నిర్మించనున్నారు. మొదటి దశలో రావిర్యాలలోని టాటా ఇంటర్‌ఛేంజ్ నుంచి మీర్‌ఖాన్‌పేట వరకు 19.20 కిలోమీటర్లు నిర్మిస్తారు. రెండో దశలో మీర్‌ఖాన్‌పేట నుంచి ఆమనగల్లు వరకు 22.30 కిలోమీటర్ల మేర నిర్మిస్తారు. హెచ్ఎండీఏ టెండర్లను ఖరారు చేయడంతో త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్మించతలపెట్టిన 'ఫ్యూచర్‌సిటీ' ప్రాజెక్టుకు ఈ రహదారి కీలక అనుసంధానం కానుంది. ఈ ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్‌లో మరో అత్యాధునిక వ్యాపార, వాణిజ్య కేంద్రం ఏర్పాటు కానుంది. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే మహేశ్వరం, ఇబ్రహీంపట్నం, కందుకూరు, యాచారం, కడ్తాల్, ఆమనగల్లు మండలాల్లోని ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకోనున్నాయి. స్కిల్స్ యూనివర్సిటీకి కూడా ఈ రోడ్డు అనుసంధానం కావడం అదనపు ప్రయోజనంనిర్మాణ వ్యయం మె?త్తం రూ. 4,030 కోట్లు కాగా.. 1,003 ఎకరాల భూసేకరణ కోసం రూ. 591 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్డులో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని పలు ప్రత్యేకతలు చేర్చారు. రహదారిని మొత్తం 100 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం 3+3 వరుసల రహదారిగా నిర్మాణం చేపడుతున్నారు. భవిష్యత్తులో అవసరమైతే దీన్ని 4+4 వరుసలకు విస్తరించవచ్చు. రహదారి మధ్యలో 20 మీటర్ల స్థలాన్ని మెట్రో లేదా రైల్వే ప్రాజెక్టుల కోసం రిజర్వ్ చేశారు. మూడు లైన్ల సర్వీస్ రోడ్డుతో పాటు 2 మీటర్ల గ్రీన్‌బెల్ట్, 3 మీటర్ల సైకిల్ ట్రాక్, 2 మీటర్ల ఫుట్‌పాత్, 2 మీటర్ల యుటిలిటీ కారిడార్‌ను కూడా నిర్మిస్తున్నారు.ఓఆర్ఆర్–ఆర్ఆర్ఆర్ మధ్య మొత్తం 11 గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్లను నిర్మించాలని ప్రభుత్వం గతంలో ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా రావిర్యాల–ఆమనగల్లు రహదారి నిర్మాణానికి అడుగులు పడటం మొదటి విజయం. ప్రస్తుతం ఆయా ప్రాంతాల్లో భూముల ధరలు, లక్షలు, కోట్లలో ఉండగా.. రేడియల్ రోడ్డు అందుబాటులోకి వస్తే ధరలు మరింత పెరగనున్నాయి.

# ఆ బ్యాగ్ లు నిషేధం

**హైదరాబాద్, ,తెలంగాణ దిశ:** హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో తగ్గించడానికి జీహెచ్ఎంసీ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే నగరంలో ప్లాస్టిక్ బ్యాన్ నిర్ణయం అమల్లోకి రానుంది. దీనిలో భాగంగా 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను నిషేధించేందుకు రెడీ అవుతున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో ఈ కార్యక్రమం మొదలు కానుంది. అయితే కొన్ని ప్రత్యేక అవసరాలకు మినహాయింపులు ఉంటాయని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం.. హైదరాబాద్ వాసులకు జీహెచ్ఎంసీ అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. ఈ నిర్ణయం గనక పటిష్టంగా అమలు చేస్తే

ఇక భాగ్యనగరంలో ప్లాస్టిక్ కనుమరుగయ్యే అవకాశం ఉ ంది అంటున్నారు. ఇందుకోసం అధికారులు హైదరాబాద్‌లో ప్లాస్టిక్ వాడకంపై నిషేధం విధించేందుకు రెడీ అవుతున్నారు. ఇదే జరిగితే.. త్వరలోనే రాజధాని నగరంలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకం పూర్తిగా ఆగిపోనుంది. ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు గాను ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేందుకు రెడీ అవుతుంది.దీనిలో భాగంగా భాగ్యనగరంలో త్వరలోనే 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న క్యారీ బ్యాగులను పూర్తిగా నిషేధించనున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ పేరుతో అతి త్వరలోనే ఈ కార్యక్రమం మొదలు కానుంది. గతంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. కానీ, అవి సరిగ్గా అమలు కాలేదు. ఇప్పుడు దీన్ని పటిష్టంగా అమలు చేయడం కోసం జీహెచ్ఎంసీ ఏకంగా కొత్త చట్టాన్ని తీసుకురావడానికి రెడీ అవుతోంది.హైదరాబాద్ నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తి స్థాయిలో నిషేధించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. దీని కోసం 2007 నుంచి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ, ఇప్పటి వరకు అవి పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చలేదు. గతంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు గాను.. రూ.5 వేల నుంచి రూ. లక్ష వరకు జరిమానా విధించేలా జీవోలు జారీ చేశారు. కానీ ఈ నిర్ణయాన్ని పటిష్టంగా అమలు చేయలేదు. ఈసారి మాత్రం నగరంలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని భావిస్తోన్న అధికారులు.. ఇందుకోసం జీహెచ్ఎంసీ చట్టాన్ని మార్చేందుకు గాను ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చిన వెంటనే.. నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధిస్తారు. దీని ద్వారా హైదరాబాద్ నగరాన్ని ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు లేని నగరంగా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారులు భావిస్తున్నారు. ప్లాస్టిక్ బ్యాన్ నిబంధనలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ (టీసీయూ ఆర్) వరకు అమలు చేయాలని యోచనలో ఉన్నారు.




# బీసీ రిజర్వేషన్లు... ఓవర్ టూ ఢిల్లీ

**హైదరాబాద్,,తెలంగాణ దిశ:** రేపటి స్థానిక సంస్థల ఎన్నికలను ప్రభావితం చేసే బీసీ రిజర్వేషన్ పైనే అందరి దృష్టి కేంద్రీకరించబడి ఉంది. ఈ విషయంలో ఏ పార్టీ ఏవిధంగా స్పందిస్తున్నారు అనే విషయాలపై బీసీ వర్గాలు సునిశితంగా పరిశీలిస్తున్నారు. అయితే ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఏవిధంగా స్పందించాలని విషయంలో కొన్ని రాజకీయ పక్షాలు ఇంకా మల్లగుల్లపడుతున్నాయి. తెలంగాణ అసెంబ్లీ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించిన కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్రపతి ఆమోదానికి పంపింది. అయితే ఈ విషయంలో బిల్లుకు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ అనుకూలంగా లేనట్లు కనిపిస్తున్న తరుణంలో రాష్ట్రపతి ఆమోదముద్ర కు సమయం పడే అవకాశ ముంది. దీంతో ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసి గవర్నర్ కు పంపి తమ చిత్తశుద్ధి చాటుకున్నారు. అయితే బీసీ రిజర్వేషన్ల కు వ్యతిరేకం కాదని ఒకవైపు ప్రకటిస్తూనే, మరోవైపు ఈబీసీ రిజర్వేషన్ల బిల్లులో ముస్లింలకు రిజర్వేషన్ కల్పించినందుకు బీజేపీ అడ్డుతుగులున్నట్లు స్పష్టమౌతుంది. అయితే ఈ బిల్లు విషయంలో బిఆర్ఎస్ పార్టీ మాత్రం ఇంకా డైలమాలో ఉన్నట్లు కనిపిస్తోంది. ఎలాగైనా బీజేపీ ఈ బిల్లు సమర్థించదని తెలిసి కూడా కాంగ్రెస్ బిల్లు ప్రవేశపెట్టిందని, ఆ పార్టీకి రిజర్వేషన్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ అధినాయకులు విమర్శలకు పరిమితమయ్యారు. అయితే కేసీఆర్ కూతురు కవితక్క మాత్రం ఈ బిల్లును స్వాగతిస్తూ, సంబరాలు చేసుకోవడంతో తన రాజకీయ పరిణతిని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తన విధిని తాను నిర్వర్తించిందని, బిల్లు ను సమర్థిస్తూ ప్రకటన చేయడంలో తప్పేమీ లేదని ఆమె తన వైఖరి స్పష్టం చేశారు. ఏదీ ఏమైనా బీసీ లకు మద్దతుగా బిల్లు ఆమోదిస్తే దాన్ని వ్యతిరేకిం చడం వారి నుంచి పార్టీ దూరం కావడమేనని ఆమె భావించినట్లు న్నారు. అందుకే ఎలాంటి భేషజాలు లేకుండా సమర్థించారు. ఎలాగో లా ఈ అవకాశం వచ్చినా అందిపుచ్చుకోవడం తెలుసుకున్న కవిత, ఈ విషయంలో పార్టీ తీసుకున్న స్టాండ్ కు వ్యతిరేకంగా స్పష్టమైన ప్రకటన చేస్తూ కేటీఆర్ కన్నా తనకు రాజకీయాలపై ఎక్కువ అవగాహన ఉందని మరోసారి చాటి చెప్పారు. కానీ ఈ విషయంలో బిఆర్ఎస్ మాత్రం ఏవిధంగా స్పందించాలని మీమాంసలో కొట్టుమి ట్టాడుతునే ఉన్నారు.అయితే స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందుచూపుగా మరో అడుగు ముందుకు వేసేందుకు సిద్ధమైంది. బిల్లు రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు కొంత సమయం పట్టినా, ఆర్డినెన్స్ కు గవర్నర్ ఆమోదముద్ర వేసేందుకు తాత్సారం చేసినా తమ పార్టీ మాత్రం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కు అనుగుణంగా బీసీ అభ్యర్థులకు టిక్కెట్లు ఇచ్చి రంగంలోకి దింపుతా మని ఇదివరకే ప్రకటించడం బిఆర్ఎస్ నేతలకు మింగుడుపడడం లేదు. కనీసం బిల్లు విషయం పక్కనబెట్టి తమ పార్టీ కూడా 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని ప్రకటించేందుకు సైతం అధైర్యం చేయడం లేదు. ఈ విషయంలో పార్టీ జిల్లా, మండల స్థాయి బీసీ నాయకులు పార్టీ నేతలపై ఒత్తిడి తెస్తున్నా పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వాన్ని కోల్పోయి, ఎంపీ స్థానాల్లో ఒక్కటి కూడా గెలుచుకోలేక, ఎంఎల్సీకి పోటీ కూడా చేయలేని పరిస్థితుల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మరోవైపు ట్యాపింగ్, కార్ రేస్, కాళేశ్వరం తో పాటు మరెన్నో కేసుల్లో విచారణ ఎదుర్కొంటున్న ఈ సమయంలో కనీసం కిందిస్థాయి కేడర్ ను నిలుపుకునేందుకు అవకాశమున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో త అభ్యర్థులను గెలిపించుకునే ప్రయత్నాల్లో భాగంగా కార్యక్రమాలు రూపకల్పన చేసుకుంటున్నారు. కానీ ప్రధానమైన బీసీ నినాదం స్థానిక ఎన్నికలను ప్రభావితం చేస్తుందని, ఈ విషయంలో తాము పార్టీ పరంగా 42 శాతం లేక ఇంకా ఎక్కువగా రిజర్వేషన్ బీసీలకు ఇస్తామని ప్రకించే విషయంలో ఆ పార్టీ నేతలు సంశయిస్తున్నారు. బీసీ లను మోసం చేసేందుకు కాంగ్రెస్ బీసీ బిల్లు, ఆర్డినెన్స్ చేస్తున్నారని విమర్శలకే పరిమితమవుతున్నారు. నామినేటెడ్ పదవుల్లో కూడా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించే బీసీ నాయకులకు పెద్దపీట వేసేందుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కొన్ని నియోజకవర్గాల్లో ఓసీ స్థానాలకు కేటాయిం చిన నామినేటెడ్ పదవులను బీసీ లకుకేటాయించే విషయంలో ముందుచూపు ప్రదర్శించింది. రాష్ట్రంలో నిర్ణయాత్మకమైన ఓటు కలిగి ఉన్న బీసీ లకు ప్రాధాన్యత ఇచ్చే విషయంలో కాంగ్రెస్ వడివడిగా అడుగులు వేస్తున్న ఈ సమయంలో ఇంటిపోరుతో ఇబ్బందులు పడుతున్న బిఆర్ఎస్ భవితవ్యంపై ఆ పార్టీలోని నాయకులే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో ఎవ్వరూ తగ్గేదేలే అన్నట్లున్నారు..! బిల్లు ఆమోదం కోసం ఎందాకైనా వెళ్తామంటోంది తెలంగాణ ప్రభుత్వం. రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఆగస్ట్ 5 నుంచి 7 వరకు ఢిల్లీ వేదికగా రేవంత్ బృందం కార్యాచరణ అమలు చేయనుంది. సామ-దాన-భేద దండోపాయం ద్వారా బీసీ రిజర్వేషన్లను సాధిస్తామంటున్నారు ప్రభుత్వ పెద్దలు.మీరేంటి బీసీల కోసం పోరాడేది.. అసలు పోరాటమంటే ఏంటో చూపిస్తామంటోంది బీఆర్ఎస్. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రపతిని కలుస్తామంటున్నారు కారుపార్టీ నేతలు. ఢిల్లీ రావాలని కేసీఆర్‌ను నేతలు కోరగా.. సరే వెళ్లి కలుద్దామని చెప్పినట్లు తెలుస్తోంది. ఆతర్వాత కూడా ఫలితం లేకపోతే.. మున్ముందు ఇంకాస్త దూకుడుగా ముందుకెళ్తామం టున్నారు నేతలు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలాడుతోందని.. దమ్ముంటే కార్పొరేషన్ చైర్మన్లు బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.ఇటు బీజేపీ నేతలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వంపై కన్నెర్ర చేస్తున్నారు. అది ঃఅ బిల్లు కాదు.. ముస్లిం రిజర్వేషన్ బిల్లు అంటున్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముస్లింలకు కేటాయించిన 10శాతం రిజర్వేషన్లను తొలగిస్తేనే బిల్లుకు మద్దతిస్తామంటున్నారు.ఎమ్మెల్సీ కవిత సైతం బీసీ బిల్లు సాధన కోసం పోరుకు సిద్ధమయ్యారు. ఆగస్టు 4, 5, 6 తేదీల్లో 72 గంటల దీక్ష చేయనున్నట్లు ప్రకటించారు. గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్న ఆర్డినెన్స్ అంశంపై ప్రభుత్వం సుప్రీంకోర్టు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. బీసీ బిల్లు సాధన విషయంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే.. అఖిలపక్షం ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకెళ్లాలన్నారు కవిత.మొత్తంగా? ఓవర్ టు ఢిల్లీ అంటున్నాయి తెలంగాణలోని పొలిటికల్ పార్టీలు.


# అప్పుడు రెచ్చిపోయారు..
# ఇప్పుడు అనుభవిస్తున్నారు

**గుంటూరు,,తెలంగాణ దిశ:** అధికారం ఉన్నప్పుడు ఎవరూ విర్రవీగ కూడదు. పదవుల కోసమో.. పైవాళ్ల ప్రాపకం కోసమో వీధుల్లో రౌడీల్లాగా వ్యవహరిస్తే ప్రభుత్వం మారిన తర్వాత ఎవరైనా శిక్ష అనుభవించక తప్పదు. ఇందుకు మాచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ ఒక ఉదాహరణ. వైసీపీ అధికారంలో ఉండగా తురకా కిషోర్ చెలరేగిపోయాడు. పల్నాడు పర్యటనకు వచ్చిన నాటి టీడీపీ నేతలు బుద్దా వెంకన్న, బొండా ఉమామహేశ్వరరావు వచ్చినప్పుడు తురకా కిషోర్ వాళ్ల వాహనంపై దాడికి దిగారు. దీంతో మాచర్ల మున్సిపల్ చైర్మన్ గా పదవి లభించింది. నాలుగేళ్లు హ్యాపీనే. తర్వాతే తురకా కిషోర్ కు కష్టాలు మొదలయ్యాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొన్ని నెలలుగా జైలులోనే ఉన్నారు. తురకా కిషోర్ మాజీ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ముఖ్య అనుచరుడు. అయితే పిన్నెల్లికి ఓటమి లేదని భావించి తురకా కిషోర్ రెచ్చిపోయాడు. అందులోనూ వైసీపీ అధికారంలో ఉండటంతో తానే ఎమ్మెల్యేకు రైట్ హ్యాండ్ లాగా వ్యవహరించాడు. అంతటితో ఆగలేదు. నియోజకవర్గంలోని అనేక మంది టీడీపీ నేతలను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశాడు. అప్పుడు హ్యాపీగానే ఉంది. అధికారం ఉన్నప్పుడు ఆల్ ఈజ్ వెల్. కానీ ప్రభుత్వం మారిన వెంటనే ఎమ్మెల్యేగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఓటమి పాలు కావడంతో పాటు పార్టీ కూడా అధికారం కోల్పోవడంతో తురకా కిషోర్ పై వరస కేసులు నమోదవుతున్నాయి. ఎక్కడెక్కడి వారో వచ్చి ఫిర్యాదు చేస్తున్నారు. ఇప్పటికే తురకా కిషోర్ పై పదికి పైగా కేసులు నమోదయ్యాయి. పల్నాడు జిల్లాలోని మాచర్ల నియోజకవర్గంలోని పలు పోలీస్ స్టేషన్ లో నమోదయిన కేసుల్లో తురకా కిషోర్ నిందితుడిగా ఉన్నాడు. దీంతో గత కొద్ది నెలలుగా జైలు జీవితమే గడుపుతున్నాడు. తాజాగా తురకా కిశోర్ పై నమోదయిన అన్ని కేసుల్లో బెయిల్ లభించింది. అయితే పోలీసులు వదులుతారా? మరో కేసు రెడీ గా ఉంది. గుంటూరు జిల్లా జైలు నుండి విడుదలైన కిషోర్ ను రెంటచింతల పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఇంకా ఎన్ని కేసులు పెడతారంటూ కుటుంబ సభ్యులు పోలీసులను అడ్డగించినా చట్టం తన పనితాను చేసుకుపోతుందంటూ తురకా కిషోర్ ను రెంటచింతల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇంకా ఎన్ని కేసులు సిద్ధంగా ఉన్నాయో... చేసుకున్నోడికి.. చేసుకున్నంత.

# కియాతో ఎమ్మెల్యే కయ్యం...

అనంతపురం,తెలంగాణ దిశ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్ని సార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ మంత్రుల్లో మార్పు రావ డం లేదు. అందులో తొలిసారి మంత్రులుగా అయిన వారు మరీ పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. మొదటి సారి ఎమ్మెల్యే టిక్కెట్ దక్కించుకుని లక్కుతో కేబినెట్ లో సామాజికవర్గం కోణంలో చోటు దక్కించుకున్న వారి అనుచరులు రెచ్చిపోతున్నారు. చివరకు చంద్రబాబు 2014 నుంచి 2019 వరకూ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెనకబడిన ప్రాంతమైన రాయలసీమకు తెచ్చిన కియా పరిశ్రమపై కూడా బెదిరింపులకు దిగుతున్నారు. చంద్రబాబుకు ఈ విషయం తెలిస్తే రాజకీయంగా ఇబ్బంది అవుతుందని తెలిసినా లెక్కచే యడం లేదు. కనీసం మంత్రి తన అనుచరులను కూడాకట్టడి చేయ లేని పరిస్థితుల్లో ఉన్నారా? అన్నది ఇప్పుడు టీడీపీలో హాట్ టాపిక్ గా మారింది. మొదటి సారి గెలిచినా... పెనుకొండ నియోజకవర్గం నుంచి సవిత మొదటి సారిఎమ్మెల్యే అయ్యారు.అయిన వెంటనే లక్కు కలసి వచ్చి చంద్రబాబు కేబినెట్ లో మంత్రి అయ్యారు. ఇటీవల మంత్రి సవితకు అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఫస్ట్ టైమ్ గా ఎన్నికై అదేదో తమ వల్లనే గెలిచామన్న భావనలో భావనతోనే వీరితో పాటు మంత్రి అనుచరులు కూడా రెచ్చిపోతున్నారని విపక్ష నేతలు విమర్శిస్తున్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అనచరులు చంద్రబాబు సర్కార్ కు తలనొప్పులు తెచ్చేలా వ్యవహస్తున్నారు. అణిగి మణిగి ఉండాల్సిన అమాత్యురాలు తన అధికారంతో అధికారుల చేత పనులు చేయించు కోవాల్సిన మంత్రి సవిత దురుసు ప్రవర్తన పార్టీకి ఇబ్బంది కరంగా మారింది. పెనుకొండ తహశీల్దార్ శ్రీధర్ ఇచ్చిన బోకేను మంత్రి సవిత విసిరేసిన వీడియో వైరల్ గా మారింది. గతంలో జరిగిన ఈ ఘటనపై చంద్రబాబు హెచ్చరించినా మార్పు రాలేదు కియా అనుబంధ పరిశ్రమలో... తాజాగా అనంతపురం జిల్లా పెనుకొండ సమీపంలో ఉన్న కియా అనుబంధ పరిశ్రమల దగ్గర మంత్రి సవిత అనుచరుల దౌర్జన్యానికి దిగడం కూడా చర్చనీయాంశమైంది. కియాలో చేపట్టే అన్ని కాంట్రాక్టు పనులు తమకే ఇవ్వాలని మంత్రి సవిత అనుచరులు బెదిరింపులకు దిగడం చర్చనీయాంశంగా మారింది. పెనుకొండ నియోజకవర్గం అమ్మవారిపల్లి దగ్గర ఘటన జరిగింది. కియా అనుబంధ పరిశ్రమల సెక్యూరిటీ సిబ్బందిపై దాడికి దిగిన మంత్రి సవిత అనుచరులు చివరకు దానిని కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధుల సెల్ ఫోన్లు లాక్కున్నారు. ఈ దృశ్యాలన్నీ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో టీడీపీ నేతలే పార్టీ కేంద్ర కార్యాలయానికి వీడియోలు పంపినట్లు తెలిసింది. కేబినెట్ లో మార్పులుంటాయని, జాగ్రత్తగా ఉండాలని ఇటీవలమంత్రి వర్గం సమావేశంలో చంద్రబాబు చేసిన హెచ్చరికలు కూడా సీమ తమ్ముళ్లలో పనిచేయడం లేదన్నకామెంట్స్ వినపడుతున్నాయి.

# గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ యూత్ వింగ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా శ్యామ్ సుందర్ రెడ్డి



**కరీంనగర్,తెలంగాణ దిశ:** యువతకు ఆదర్శంగా నిలిచే లక్ష్యంతో, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ యూత్ వింగ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా వి. శ్యామ్ సుందర్ రెడ్డిని నియమించింది. సంస్థ గౌరవ ప్రచారక చైర్మన్ మాజిద్ ఖాన్ ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని వెల్లడించారు. శ్యామ్ సుందర్ రెడ్డి అంకితభావం, ఆయనకున్న నాయకత్వ లక్షణాలు యూత్ వింగ్‌ను సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తాయని సంస్థ విశ్వసిస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గాంధీ సిద్ధాంతాలను యువతకు చేరువ చేయడం నా ప్రధాన లక్ష్యం. ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ, సంస్థ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను, అని అన్నారు. ఆయన పదవీకాలం ఒక సంవత్సరం పాటు ఉంటుంది, కానీ ఆయన నిబద్ధత, పనితీరు ఆధారంగా దీనిని పొడిగించే అవకాశం ఉంది. ఈ నియామకం పట్ల సంస్థ తరపున శ్యామ్ సుందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# పారమిత ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ వేడుకలు



కరీంనగర్‌బీ స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో ఈరోజు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత సమన్వయకర్తలు స్కార్ఫ్ లు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ అనేది ప్రపంచంలోనే అతి పెద్ద సేవా సంస్థ. సమాజ సేవ కొరకు సిద్ధంగా ఉంటాము అనే నినాదంతో ప్రజలకు సేవ చేస్తుంది, కావున ప్రతీ విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని 4 సంవత్సరాల శిక్షణ తీసుకుని గవర్నర్ రాష్ట్రపతి అవార్డులు పొంది క్రమశిక్షణ విలువలతో కూడిన జీవితాన్ని గడుపుతూ దేశసేవ చేయాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా: ఇనుగంటి ప్రసాదరావు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులకు ప్రపంచ స్కౌట్ స్కార్ఫ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పారమిత పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోదరావు వి.యు.యం. ప్రసాద్, టి. ఎస్వీ. రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ ప్రశాంత్, కవిత, సమన్వయకర్తలు శ్రీనాథ్, మాళవిక,సరిత, లావణ్య, గైడ్ కెప్టెన్ రజిత, స్కౌట్స్ మాస్టర్ జిలాని లు స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

# దోమల కట్టడిపై జీహెచ్ఎంసీ ఫోకస్



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** బల్దియా కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశాల మేరకు నగర ప్రజలను దోమల బాధ నుండి రక్షించేందుకు గ్రేటర్ హైదరాబా ద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ముమ్మరంగా యాంటీ లార్వా ఆపరేషన్లపై ఫోకస్ పెట్టింది.

ఒక్క జులై నెలలో 15,500కు పైగా కాలనీలల్లో దోమల నివారణకు యాంటీ లార్వా ఆపరేషన్‌లు చేపట్టిం ది. అలాగే దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సంబంధిత కరపత్రాలను ఇంటింటికి వెళ్లి జీహెచ్ఎంసీ పంపిణీ చేస్తోంది.

34.45 లక్షల ఇండ్లలో..: యాంటీ లార్వా ఆపరేషన్‌లలో భాగంగా ఇప్పటివరకు 34.45 లక్షల ఇండ్లను రెండు, మూడు సార్లు రిపీట్‌గా తనిఖీ చేయగా లార్వాతో ప్రభావమైన ఇండ్లు 1.5 శాతం ఉన్నట్లు నిర్ధారణ అయ్యింది. 1.10కోట్ల కంటైనర్లను తనిఖీ చేయగా 0.5 శాతం కంటైనర్లు ప్రభావితమైనట్లు నిర్ధారణ అయ్యింది. జులైలో 1, 700కు పైగా స్కూల్‌లలో,320కు పైగా కళాశాలలో ఐఆర్ఎస్ స్ప్రే గురించి పిల్లలకు అవగాహన కల్పించడానికి కార్యక్రమాలు చేపట్టారు.

నిరంతరం పర్యవేక్షణ..: పకడ్బందీ ముందస్తు కార్యాచరణ ప్రణాళికతో వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధులు ప్రబలకుండా చేపడుతున్న కార్యక్రమాలను కమిషనర్ ఆర్వీ కర్ణన్ ప్రతి రోజూ పర్యవేక్షణ చేస్తున్నారు. లోటుపాట్లను సమీక్షిస్తూ యాంటీ లార్వా ఆపరేషన్లు ప్రభావంతంగా చేపట్టేందుకు అధికారులకు మార్గనిర్దేశం చేస్తున్నారు. బల్దియా క్రమం తప్పకుండా చేపడుతున్న చర్యలు క్షేత్ర స్థాయిలో సత్ఫలితాలను ఇస్తున్నాయి. గతం కంటే కీటక జనిత వ్యాధులు తక్కువగానే నమోదు అయ్యాయని అధికారులు చెబుతున్నారు.

# ఎన్డీఏ ప్రభుత్వం హామీలన్నీ నెరవేరుస్తోంది
## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి ,తెలంగాణ దిశ:** ఎన్షన్లు సమయానికి లబ్దిదారుల ఇంటికి వెళ్ళి అందిస్తున్న ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికే దక్కిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. స్పౌజ్ పెన్షన్ లను ఐదేళ్ళ తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు పునరిద్ధరించారని ఆయన చెప్పారు. రెండో డివిజన్ సచివాలయం ఒకటి పరిధిలో పెన్షన్లను ఎన్డీఏ కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఉదయం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ తిరుపతిలో 18 వేల 773 మందికి 8 కోట్ల 25 లక్షలా 7 వేల 500 ల రూపాయిలు ప్రతి నెలా అందిస్తున్నట్లు చెప్పారు. 2019 మే నుంచి 2024 అక్టోబర్ వరకు నిలిచిపోయిన స్పౌజ్ పెన్షనలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు లబ్దిదారులకు అందించినట్లు ఆయన తెలిపారు. తిరుపతిలో 285 మందికి స్పౌజ్ పెన్షన్లు అందుకున్నారని ఆయన చెప్పారు. సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ఆయన తెలిపారు. శనివారం అన్నదాత సుఖీభవ పథకం తొలివిడతగా పిఎం కిసాన్ తో కలిపి ఏడు వేల రూపాయలను రైతుల ఖాతాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జమ చేయనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే ఈనెల 15వ తేదీ ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించనుందని ఆయన తెలిపారు. మహిళలకు ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందించిందని ఆయన చెప్పారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి 15వేల రూపాయలు ఎన్డీఏ ప్రభుత్వం చెల్లించిందని ఆయన తెలిపారు.

20 లక్షల ఉద్యోగాల కల్పనలో భాగంగా మెగా డిఎస్సీని నిర్వహించడంతో పాటు వివిధ శాఖల్లోని ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు జారీ చేస్తోందని ఆయన చెప్పారు. అయితే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూపర్ సిక్స్ అమలుపై అసత్య ఆరోపణలు చేస్తోందని ఆయన విమర్శించారు. పెన్షన్ ను రెండు వేల నుంచి మూడు వేలు పెంచడానికి ఐదు ఏళ్ళు తీసుకున్న వైసిపి నాయకులకు

ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, నాయి బ్రాహ్మన కార్పోరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, ఎస్సీ కార్పోరేషన్ డైరక్టర్ కుమారమ్మ, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డి.ఈ.రమణ, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సి.బెళగల్ : సి.బెళగల్ గ్రామపంచాయతీ నందు కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ పింఛన్ తీసుకుంటున్న భర్త చనిపోతే వారు భార్యకు మరుసటి నెల నుంచి ఇచ్చే(స్పౌస్) కొత్త వితంతు పెన్షన్లను మండలానికి మొత్తం 88 పెన్షన్లు మంజూరయ్యాయని, సి.బెళగల్ గ్రామ సచివాలయాలకి సంబంధించి 20 పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా (స్పౌస్)1,09,155 పెన్షన్లు మంజూరయ్యాయని వాటికి గాను రాష్ట్ర ప్రభుత్వం 2750 కోట్లు విడుదల చేసిందని తెలిపారు. ఈ సందర్భంగా పింఛన్ల లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో కొత్త వితంతు పెన్షన్లు పొందాలంటే చాలా రోజులు పట్టేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కొత్త వితంతు పెన్షన్లను మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేడీసీసీ బ్యాంకు విష్ణువర్ధన్ రెడ్డికి, కోడుమూరు సభ్యులు బొగ్గుల దస్తగిరి కి పెన్షన్ల లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాణెమ్మ, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, మండల కన్వీనర్ చంద్రశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ ఆర్.పౌలు, ఎంపిటిసి ఈరన్న గౌడ్, తెలుగుదేశం నాయకులు ధనుంజయ, పోలకల్ అమర్నాథ్, భీమన్న, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# భారత చమురు కంపెనీలపై అమెరికా ఆంక్షలు

## ఇతర దేశాల సంస్థలపై కూడా ఇరాన్ నుంచి 'పెట్రో' ఉత్పత్తులు కొనుగోలు చేస్తున్నాయని నెపం



వాషింగ్టన్ : మిత్రదేశం, శత్రుదేశం అనే తేడా లేకుండా అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ ఎడాపెడా సుంకాల బాదుడు, ఆంక్షల మోతతో పెట్రేగిపోతున్నారు. తన శత్రు దేశాలతో వ్యాపారం చేస్తున్న దేశాలు తనకు మిత్ర దేశాలైనా సరే ఆయన సహించలేకపోతున్నారు. ఈ క్రమంలో భారత్‌పై ట్రంప్ ప్రభుత్వం ఆంక్షల కత్తి దూస్తోంది. తనకు చాలా సన్నిహిత మిత్రదేశమంటూనే ఈ ఆంక్షలు విధించడం గమనార్హం. రష్యా నుంచి ఆయుధాలు, చమురును కొనుగోలు చేస్తోందంటూ భారత్‌పై అమెరికా25 శాతంపైగాసుంకం విధించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఇరాన్ నుంచి పెట్రోలియం, పెట్రో కెమికల్ ఉత్పత్తులను దిగుమతి చేసుకొని మార్కెటింగ్ చేస్తున్నారన్న ఆరోపణపై ఆరు భారత కంపెనీలపై అమెరికా తాజాగా ఆంక్షలు విధించింది. ఇరాన్ చమురుతో వ్యాపారం చేస్తున్న వివిధ దేశాలకు చెందిన 20 సంస్థలను అమెరికావిదేశాంగ శాఖ లక్ష్యంగాచేసుకుంది. ఈ కంపెనీలు అనేక మిలియన్ డాలర్ల విలువ కలిగిన ఇరాన్ పెట్రోకెమికల్స్‌ను దిగుమతి చేసుకుంటున్నాయని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది. 'చమురు విక్రయం ద్వారా ఇరాన్ పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చుకుంటోంది. వాటితో మధ్యప్రాచ్యంలో ఘర్షణలు, అస్థిరతకు ఆజ్యం పోస్తోంది. తన ప్రజలతో పాటు ప్రపంచ దేశాలను అణచివేసేందుకు ఉగ్ర ముఠాలకు ఆర్థిక సాయం చేస్తోంది. ఈ నేపథ్యంలో టెహ్రాన్‌పై ఒత్తిడి తేవడానికి కఠిన చర్యలు చేపట్టాం. ఇరాన్ పెట్రోలియం, పెట్రోకెమికల్స్ ఉత్పత్తులతో వ్యాపారం చేస్తున్న వివిధ దేశాలకు చెందిన 20 కంపెనీలపై ఆంక్షలు విధిస్తున్నాం' అని అమెరికా విదేశాంగ శాఖ తెలియజేసింది.

ఆంక్షల జాబితాలోని కంపెనీలు ఇవే: భారత్‌తో పాటు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, తుర్కియే, ఇండోనేషియా దేశాలకు చెందిన కంపెనీలపై అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్ నుంచి పెట్రోలియం, పెట్రోలియం ఉత్పత్తులను కొనుగోలు చేయాలని అనుకునే వారు తాము విధించే ఆంక్షలను ఎదుర్కోక తప్పదని, అంతేకాక తమతో వ్యాపారం చేసే అవకాశాన్ని కూడా కోల్పోతారని హెచ్చరించింది. అమెరికా ఆంక్షలు ఎదుర్కొంటున్న భారతీయ కంపెనీలలో అల్ కెమికల్ సొల్యూషన్స్, రమణిక్‌లాల్ ఎస్ గోసాలియా అండ్ కంపెనీ, జ్యూపిటర్ డై కెమ్ ప్రైవేట్ లిమిటెడ్, గ్లోబల్ ఇండిస్టియల్ కెమికల్స్ లిమిటెడ్, పర్సిస్టెంట్ పెట్రోకెమ్ ప్రైవేట్ లిమిటెడ్ ఉన్నాయి.

అమెరికా చెబుతున్న దాని ప్రకారం.. అల్ కెమికల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ గత సంవత్సరం ఇరాన్ నుంచి 84 మిలియన్ డాలర్ల విలువ కలిగిన పెట్రోకెమికల్స్ వస్తువులను దిగుమతి చేసుకుంది. గ్లోబల్ ఇండిస్టియల్ కెమికల్స్ లిమిటెడ్ కంపెనీ గత ఏడాది జూలై నుంచి ఈ సంవత్సరం జనవరి వరకూ 51 మిలియన్ డాలర్ల విలువైన మెంథాల్, ఇతర పదార్థాలను కొనుగోలు చేసింది. జ్యూపిటర్ డై కెమ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఇదే కాలంలో టోలుయిన్ సహా 49 మిలియన్ డాలర్ల విలువైన వివిధ వస్తువులను ఇరాన్ నుంచి దిగుమతి చేసుకుంది. రమణిక్‌లాల్ ఎస్ గోసాలియా అండ్ కంపెనీ ఇరాన్ నుంచి 22 మిలియన్ డాలర్ల విలువైన మెంథాల్, టోలుయిన్‌ను కొనుగోలు చేసింది. పర్సిస్టెంట్ పెట్రోకెమ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గత సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ మధ్యకాలంలో 14 మిలియన్ డాలర్ల విలువైన మెంథాల్‌ను దిగుమతి చేసుకుంది. వీటితో పాటు కాంచన్ పాలిమార్స్ కంపెనీ 1.3 మిలియన్ డాలర్ల విలువైన పాలిథిన్‌ను ఇరాన్ నుంచి కొనుగోలు చేసింది.

ఆంక్షల ప్రభావమేంటి?: ఆంక్షల నేపథ్యంలో ఆ కంపెనీలు, వాటి యజమానులకు అమెరికాలో కానీ, దాని నియంత్రణలో ఉన్న దేశాలలో కానీ ఆస్తులు ఉన్నట్లయితే వాటిని ఫ్రీజ్ చేస్తారు. అంతేకాదు%%అమెరికా పౌరులు, కంపెనీలు వాటితో వ్యాపారం చేయకూడదు. వాటికి సంబంధించిన లావాదేవీలన్నింటినీ నిషేధిస్తారు. ఆంక్షలు విధించిన కంపెనీల తరఫున ఇతర దేశాలలో వ్యాపారం చేస్తున్న సంస్థలపై కూడా నిషేధం విధిస్తారు. ఉదాహరణకు యూఏఈలోని బర్నా ట్రేడింగ్ ఎల్ఎల్‌సీ అనే కంపెనీ పర్సిస్టెంట్ పెట్రోకెమ్‌తో కలిసి పనిచేస్తోంది. దీంతో అమెరికా ఆంక్షలు బర్నా ట్రేడింగ్ ఎల్ఎల్‌సీకి కూడా వర్తిస్తాయి. ఇరాన్‌పై సాధ్యమైనంత ఎక్కువ ఒత్తిడి తెచ్చేందుకే ఈ ఆంక్షలు విధించామని అమెరికా చెబుతోంది. ఇరాన్ నుంచి చమురు, పెట్రోకెమికల్ ఉత్పత్తులను ఎగుమతి చేసే నౌకలు, వ్యాపారులు, బ్రోకర్లు ఇలా అందరిపై నిఘా ఉంచుతారు. ఈ చర్యలు ఇరాన్‌ను శిక్షించేందుకు తీసుకుంటున్నవి కావని, దాని ప్రవర్తనలో సానుకూల మార్పు తీసుకురావడమే తమ ఉద్దేశమని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది.

ఈ కంపెనీలపై కూడా: ఇరాన్‌తో భారత్‌కు చాలా కాలంగా వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. ముఖ్యంగా మన దేశం ఇరాన్ నుంచి చమురును దిగుమతి చేసుకుంటోంది. అయితే 2019లో అమెరికా విధించిన ఆంక్షల కారణంగా ఆ దేశం నుంచి చమురు దిగుమతులను భారత్ తగ్గించుకుంది. అయినప్పటికీ రెండు దేశాల మధ్య వ్యాపార సంబంధాలు కొనసాగుతున్నాయి. అమెరికా తాజాగా విధించిన ఆంక్షలు భారతీయ కంపెనీలకేపరిమితం కావడంలేదు. టర్కీ, చైనా, ఇండోనేషియా, యూఏఈ కంపెనీల పైన కూడా అమెరికా ఆంక్షలు విధించింది. వీటిలో అనేక కంపెనీలకు భారత్‌తో సంబంధాలు ఉన్నాయి. ఉదాహరణకు యూఏఈలోని టియోడార్ షిప్పింగ్ ఎల్ఎల్ఈకి అనుబంధంగా ఉన్నకోరా లైన్స్ కంపెనీని ఓభారతీయుడు నిర్వహిస్తున్నారు. ఇప్పుడు ఈ కంపెనీ కూడా అమెరికా ఆంక్షలకు గురవుతోంది.

## 2 వ బ్యాచ్ మహిళా రెస్క్యూ శిక్షణ ముగింపు కార్యక్రమము



**కమాన్ పూర్,తెలంగాణ దిశ:** సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ ఆర్జీ 2 ఏరియా రెస్క్యూ స్టేషన్ నందు ఇనిషియల్ రెస్క్యూ లో 61 రోజుల శిక్షణను పూర్తి చేసుకొన్న 2వ బ్యాచ్ మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులకు సర్టిఫికెట్స్ మరియు డ్రెస్స్ కోడ్ అందించే కార్యక్ర మము నిర్వహించారు. ఈ కార్యక్రమనికి రెస్క్యూ జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగాహాజరై సర్టిఫికెట్స్ మరియు డ్రెస్ కోడ్ అందజేశారు. ఈ శిక్షణద్వారా అత్యవసరపరిస్థితులనుసమర్థంగా ఎదుర్కొ గలిగే నైపుణ్యం పెంపొందించుకోని విధినిర్వహణలో ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగ పడుతుందని రెస్క్యూ జీఎం కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అలాగేజాతీయ మరియుఅంతర్జాతీయ రెస్క్యూ పోటీలకు మన సింగరేణి మహిళా టీం సభ్యులు సిద్ధంగా ఉండాలని వారు అన్నారు. ఈ శిక్షణలో వారికి మైనింగ్ థియరీ,గ్యాసెస్, గ్యాస్ డిటెక్టర్స్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ రికవరీ, ఫైర్ ఫైటింగ్, ఫైర్ ఎక్సిస్టెన్స్ స్పెషలిజెడ్ ఎక్విప్మెంట్స్ తదితర విషయాల పైన శిక్షణ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమ ములో రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మూర్తి, ట్రైనర్స్ కిషన్ రావు, శ్రవణ్, రెస్క్యూ సిబ్బంది మరియు శిక్షణ పూర్తి చేసుకొన్న మహిళా అండర్ మేనేజర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జూలై నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించిన ఎపిఎ జియం

**కమాన్ పూర్,తెలంగాణ దిశ:** సింగరేణి సంస్థ అడ్డాల లాంగ్ వాల్ ప్రాజెక్టు యొక్క బొగ్గు ఉత్పత్తి వివరాలను ఏపీజే జిఎం కొలిపాక నాగేశ్వరరావు వెల్లడించారు. జూలై నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ కొలిపాక నాగేశ్వర రావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు జూలై నెలలో నిర్దేశించిన 1.35 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.13 లక్షల టన్నులు అనగా 10 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందని, అదేవిధంగా 0.03 టన్నులు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో కొత్తగా బదిలీవర్కర్లు గా ఉద్యోగంలో చేరుతున్న వారు సంబధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు,సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

# నర్సీపట్నం బ్రిటీషు సమాధుల చారిత్రక స్థల దురాక్రమణలను తొలగించండి

## సిఎం చంద్రబాబుకు వి.శ్రీనివాసరావు లేఖ

**విజయవాడ,తెలంగాణ దిశ:** నర్సీపట్నం బ్రిటీషు సమాధుల చారిత్రక స్థల దురాక్రమణలను తొలగించి, స్వాతంత్ర్య పోరాట చిహ్నంగా అభివృద్ధి చేయాలని కోరుతూ.. ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు లేఖ రాశారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సిపాల్టీ పరిధిలో అల్లూరి సీతారామరాజు వీరోచిత పోరాట స్ఫూర్తికి ప్రతిబింబాలుగా నిలిచిన సర్వే నెంబర్ 9 లోని 46 సెంట్లలో బ్రిటిష్ సమాధుల స్థలాన్ని కొంతమంది ఆక్రమించి శాశ్వత భవన నిర్మాణాలు చేపడుతున్నారని తెలిపారు. 46 సెంట్లు సమాధి స్థలంలో ఇప్పటికే 27 సెంట్లు ఆక్రమణకు గురైందని, మిగిలిన 19 సెంట్లలో ప్రస్తుతం నిర్మాణ పనులు చేస్తున్నారనీ, ఈ నిర్మాణాలకు అనుమతులు కూడా లేవు అని చెప్పారు. ఇటీవలే లీగల్ సెల్ చైర్మన్, పురావస్తు శాఖ సిబ్బంది స్థలాన్ని సందర్శించి, మున్సిపల్ అధికారుల సహకారంతో తుప్పలు డొంకలతో ఉన్న స్థలాన్ని క్లీన్ చేయించారని తెలిపారు. సమాధి స్థలాన్ని కాపాడాల్సిన మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు అని అన్నారు. ఆక్రమణలు తొలగించాల్సిన యంత్రాంగం మౌనం వహించడం పలు అనుమానాలకు తావిస్తోందన్నా రు. ఇది కేవలం సమాధులున్న స్థలం మాత్రమే కాదు అని దీనికొక చరిత్ర ఉందని శ్రీనివాసరావు చెప్పారు. అల్లూరి సీతారామరాజు బ్రిటీషు వారికి వ్యతిరేకంగా సాగించిన మన్యం పోరాటంలో చనిపోయిన పోలీసుల శవాలను నాటి కలెక్టర్ రూథర్‌ఫర్డ్, సీతారామరాజు నాయకత్వంలోని మన్యం వీరులకు కప్పం కట్టి అక్కడ




పూడ్చిపెట్టారని, ఇలాంటి చారిత్రక స్థలాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. అల్లూరి సీతారామరాజు ఉద్యమ స్ఫూర్తి చిహ్నాలుగా ఉన్న ఈ బ్రిటీషు సమాధుల స్థల ఆక్రమణలు తొలగింపునకు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఆక్రమణదారులు,

వారికి సహకరిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. బ్రిటిష్ సమాధుల స్థలం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది, పోరాట చిహ్నంగా అక్కడ పార్కుగా అభివృద్ధి చేయాలని కోరారు. స్థల వివాదం కోర్టులో ఉండగా నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధం అని అన్నారు. ఆక్రమణలు తక్షణమే తొలగించాలని కోరారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థల ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబుకు వి.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తూ లేఖ రాశారు. ఈ లేఖతోపాటు అందుకు అవసరమైన అధికారిక ఉత్తర్వులను కూడా జతపరిచారు.

# ఈ-కామర్స్ డెలివరీ సంస్థల స్టోర్లపై దాడులు..

## కుళ్లిపోయిన..పాడైన పదార్థాల అమ్మకం

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు జెప్టో, స్విగ్గీ వంటి ప్రముఖ ఈ-కామర్స్ సంస్థల స్టోర్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఆహార భద్రతా నిబంధనలు పాటించకపోవడం, పరిశుభ్రత లోపించడంతో పాటు నాసిరకం వస్తువులు డెలివరీ అవుతున్నాయని ఫిర్యాదులు రావడంతో ఈ తనిఖీలు చేపట్టారు. స్టోర్లలో ఈగలు, దోమలు విపరీతంగా ఉండటం, సిబ్బంది పరిశుభ్రత పాటించకపోవడాన్ని అధికారులు గుర్తించారు. సేకరించిన ఆహార నమూనాలను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపారు. వినియోగదా రులు ఆహారం కొనేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.ప్రస్తుత రోజుల్లో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ అనేది చాలా సాధారణమైపోయింది. సమయం లేకనో, వంట చేయడానికి బద్ధకించి కొందరు, లేదా కొత్త రుచులు ఆస్వాదించడానికి ఇంకొందరు ఇలా ఆన్‌లైన్‌లో ఆహారం ఆర్డర్ చేస్తున్నారు. అయితే.. ఈ సౌలభ్యంతో పాటు ఆహార నాణ్యత, పరిశుభ్రతపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఇటీవల కాలంలో దీనిపై పెరుగుతున్న ఫిర్యాదుల నేపథ్యంలో, ఫుడ్ సేఫ్టీ అధికారులు రంగంలోకి దిగారు.తాజాగా.. హైదరాబాద్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లైన జెప్టో, స్విగ్గీ, జొమాటో, బ్లింకిట్, ఇన్‌స్టా మార్ట్, బిగ్ బాస్కెట్ల స్టోర్స్, డెలివరీ పాయింట్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. ఈ సంస్థల స్టోర్‌లలో ఆహార భద్రతా నిబంధనలు అస్సలు పాటించడం లేదని అధికారులు గుర్తించినట్టు సమాచారం.ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెడితే నాసిరకం వస్తువులు డెలివరీ అవుతున్నాయని జీహెచ్‌ఎంసీకి (గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) పెద్ద సంఖ్యలో ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదుల ఆధారంగా.. నగరవ్యాప్తంగా 27 స్టోర్‌లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసి.. 36 ఆహార నమూనాలను సేకరించారు. వీటిని తదుపరి పరీక్షల కోసం ఫుడ్ సేఫ్టీ ల్యాబ్‌కు పంపారు.తనిఖీలలో స్టోర్‌లలో ఈగలు, దోమలు విపరీతంగా తిరుగుతున్నట్లు అధికారులు గమనించారు. అంతేకాదు.. అక్కడ పనిచేసే సిబ్బంది ఎలాంటి ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించడం లేదని, పరిశుభ్రతకు అస్సలు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అధికారులు వెల్లడించారు. ఇది కస్టమర్ల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు కలిగించే అంశం.ఈ-కామర్స్ డెలివరీ సంస్థల స్టోర్లలోనే కాదు, ఇటీవల కాలంలో చాలా హోటల్స్, రెస్టారెంట్లలో కూడా పరిశుభ్రత పాటించకపోవడం అధికారుల తనిఖీల్లో వెలుగు చూస్తోంది. ఆహార పదార్థాల్లో కల్తీ కూడా పెరిగిపోతుండటం ఆందోళన కలిగించే విషయం. పాడైపోయిన వంట నూనెలు వాడటం, నిల్వ ఉన్న ఆహారాన్ని తిరిగి వేడి చేసి విక్రయించడం, రంగులు, హానికర రసాయనాలు వాడటం వంటివి జరుగుతున్నాయి.ఈ కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణ సమస్యలు, ఫుడ్ పాయిజనింగ్, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి, వినియోగదారులు ఆహార పదార్థాలు కొనేటప్పుడు, ఆర్డర్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి. నమ్మకమైన, పేరున్న రెస్టారెంట్లు లేదా స్టోర్ల నుంచే ఆహారాన్ని తీసుకోవాలి. అలాగే, డెలివరీ వచ్చిన ఆహారం నాణ్యత, ప్యాకింగ్ పరిశీలించుకోవాలి. ఏదైనా అనుమానం వస్తే, వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా ఇలాంటి మోసాలను అరికట్టవచ్చు. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందన్న విషయం మర్చిపోవద్దు.

# మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

## -రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన జిల్లా డైరెక్టర్లు



**మంథని,తెలంగాణ దిశ:** మత్స్యకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ను పెద్దపెల్లి జిల్లా మత్స్య పరిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు కోరారు. హైదరాబాద్ లోని రాష్ట్ర ఫిషరీస్ కార్యాలయంలో రాష్ట్ర మత్స్య పరిశ్రామిక సహకార సంఘం చైర్మన్ మెట్టు సాయికుమార్ ను మత్స్య పరిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్లు ముకుమ్మడిగా కలిసి పలు సమస్యల పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా డైరెక్టర్లు మాట్లాడుతూ ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత చేప పిల్లల పంపిణీ గత ఏడాది నాసిరకం ఉండడంతో చేప పిల్లలను చాలా ఆలస్యంగా ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా వాపస్ పంపించడం జరిగిందన్నారు. ఈ యేడాది అయిన నాణ్యమైన పెద్ద చేప పిల్లలను సరైన సమయంలో అందించాలని అన్నారు. అలాగే మత్స్యకారులకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో పలు నూతన పథకాలను ప్రవేశ పెట్టీ మత్స్యకారులకు తోడుగా ఉండాలని రాష్ట్ర చైర్మన్ ను కోరమన్నారు. మా సమస్యలను విన్న రాష్ట్ర చైర్మన్ సాయికుమార్ సానుకూలంగా స్పందించారన్నారు. గత యేడాది లాగ జరిగిన తప్పులు ఈసారి పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు. మత్స్య కార్మికులకు కొత్త పథకాలు పెట్టీ ప్రోత్సహిస్తామని హామీ ఇవ్వడం శుభ పరిమాణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా డైరెక్టర్లు పోతరవేని క్రాంతి కుమార్, అయిలావేని వీరాస్వామి, పెద్దపల్లి సుజాత పోచయ్య, చిట్ల శ్రీనివాస్, తాళ్ళ తిరుపతి, రేళ్ళ కోటయ్య, బోయిరి శ్రీకాంత్, పొలవేని మొండయ్య, మాజీ వైస్ ఎంపీపీ పిట్టల రవి కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆర్ జి త్రీ లో 73 శాతం బొగ్గు ఉత్పత్తి

## ఆర్జీ 3 జిఎం నరేంద్ర సుధాకర్ రావు




**కమాన్ పూర్,తెలంగాణ దిశ:** సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ 3 లో 73% బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జి ఎం నరేంద్ర సుధాకర్ తెలిపారు. జూలై నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను ఆర్.జి-3జి.యం సుధాకర్ రావు వెల్లాడించారు. జూలై నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ జూలై నెలలో రామగుండం-3 ఏరియాకు నిర్దేశించిన 4.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.22 లక్షల టన్నులు అనగా 73 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 9.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 13.07 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 138 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 4.79 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ జూలై నెలలో ఓ.సి.పి-1 గనికి నిర్దేశించిన 2.40 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.85 లక్షల టన్నులు అనగా 77 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.00 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 1.37 లక్షల టన్నులు అనగా 69 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు. వర్షకాలానికి అనుగుణంగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

## వానాకాలం ఆ సమస్యలు వేధిస్తున్నాయా..

# వేపతో చక్కటి పరిష్కారం..!




మన దేశంలోని సాంప్రదాయక వైద్య విధానాల్లో వేపకు చాలా ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వానాకాలంలో సంక్రమించే చర్మ సంబంధితమైన సమస్యల కు వేపకు మించిన పరిష్కారం లేదని నిపుణులు చెబుతున్నారు. వేప నూనె, వేప ఆకులు, వేప పసరు ఇలా ఎన్నో రకాలుగా వేపను సమస్యల పరిష్కారానికి వినియోగించ వచ్చు. వేపలో నింబిడిన్, అజాడిరెక్టిన్, ఫ్లేవనాయిడ్స్ లాంటి బయోయాక్టివ్ రసాయనాలు ఉన్నాయి. వీటి కారణంగా ఫంగల్, బ్యాక్టీరియల్ వ్యాధులతోపాటు ఇన్ఫ్లమేషన్ నుంచి కూడా రక్షణ లభిస్తుంది. వానాకాలంలో గాల్లో తేమ ఎక్కువగా ఉంటుంది. ఫలిత ంగా చర్మ సంబంధిత సమస్యలు మొదలవుతాయి. వీటికి వేప చక్కని పరిష్కారం చూపుతుంది. వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు చెమట ఎక్కువగా ఉత్పత్తి అయ్యి చర్మ రంధ్రాలు మలినా లతో పూడుకుపోతాయి. అది చివరకు బ్లాక్ హెడ్స్, పింపుల్స్ వంటి సమస్యలకు దారి తీస్తుంది. వేపలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాల కారణంగా బ్యాక్టీరియా ఇబ్బంది తొలగి చర్మానికి స్వాంతన దొరుకుతుందని నిపుణులు చెబుతున్నారు. చర్మంపై తెల్లని పొట్టు రేగడాన్ని ఎగ్జిమా అంటారు. ఈ సమస్య ఉన్న వారిని దురద కూడా వేధిస్తుంది. వానా కాలంలో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. వేపలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఎగ్జిమా నుంచి ఉపశమనం కలిగిస్తాయని హెల్త్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ఫైటో కాంపౌండ్స్, ఫ్లేవనాయిడ్స్, అజాడిరాడియోన్ కాంపౌండ్స్ ఎగ్జిమా తీవ్రం కాకుండా నిరోధిస్తాయని అంటున్నారు. సోరియాసిస్ ఉన్న వారిలో చర్మంపై పొలుసులతో కూడిన ఎర్రటి ప్యాచెస్ ఏర్పడతాయి. దురద కూడా పెరుగుతుంది. వానాకాలంలో గాల్లోని తేమ కారణంగా సమస్య మరింత తీవ్రమవుతుంది. అయితే వేప పసరు చర్మానికి రాసుకుంటే సోరియాసిస్ నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. వేప నూనెలో గాయాలను త్వరగా మానేలా చేసే గుణం కూడా ఉందని తెలుపుతున్నారు. అదేవిధంగా వానాకాలంలో అథ్లెట్స్ ఫూట్, రింగ్ వార్మ్, కాండిడియాసిస్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడా ఎక్కువవుతాయి. అయితే వేపలోని యాంటీఫంగల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఈ సమస్యలకు సులువుగా చెక్ పెడతాయి. ఫంగస్ పెరుగుదలను అడ్డుకుని వ్యాధులను నిరోధిస్తాయి. కాబట్టి ఈ కాలంలో వచ్చే అనేక సమస్యలకు వేప మంచి పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు.

# నేరేడు పండ్ల లాభాలు తెలిస్తే వదలరు..



నేరేడు పండు.. ఇందులో విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కావున వీటిని తింటే ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు అందుతాయి. ఆయుర్వేదం, ఆధునిక వైద్యం రెండింటి లోనూ దీన్ని ప్రయోజనకరంగా పరిగణిస్తారు. డయాబెటిస్ ఉన్నవారికి నేరేడు పండ్లు ఎంతో మేలు చేస్తాయి. దీనిలో ఉండే జామున్, జాము సీన్ వంటి రసాయనాలు రక్తంలోని చక్కెర స్థాయిని నియంత్రించడం లో సహాయపడతాయి. అలాగే, ఇందులో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్ సమ స్యలు తగ్గుతాయి. నేరేడు పండ్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇందులో ఉండే విటమిన్ సి, ఐరన్, యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని వైరస్, బ్యాక్టీరియా నుంచి రక్షిస్తాయి. అలాగే, పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు రక్తపోటు, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునేవారు దీని తినొచ్చు. ఇందులో తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ ఉంటుంది. కావున దీన్ని తీసుకున్నప్పుడు కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది జీవక్రియను వేగవంతం చేసి బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మ ఆరోగ్యానికి కూడా నేరేడు ఉపయోగపడుతుంది. ఇందులోని విటమిన్, యాంటీ ఆక్సిడెంట్లు చర్మాన్ని యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంచుతాయి. ఇది కాలేయా న్ని శుభ్రపరచి ఫ్యాటీ లివర్ వంటి సమస్యల నుంచి రక్షిస్తుంది.

# మఖానా.. మంచిదేనా?



'ఫూల్ మఖానా'ను చాలామంది హెల్దీ స్నాక్స్‌గా తీసుకుంటున్నారు. శరీరానికి కావాల్సిన ప్రొటీన్, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లను పొందుతున్నారు. ఆరోగ్యానికి భరోసానిచ్చే ఈ తామర విత్తనాలు.. కొందరికి మాత్రం హాని కలిగిస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్నిరకాల అనారోగ్య సమస్యలతో బాధపడేవారు.. 'మఖానా'కు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. గర్భిణులు మఖానాను పరిమితంగానే తీసుకోవాలి. వీటిని ఎక్కువగా తీసుకుంటే.. శరీరంలో వేడి ఉత్పత్తి అవుతుంది. దాంతో అసౌకర్యం ఏర్పడుతుంది. కాబట్టి, వైద్యుడిని సంప్రదించిన తర్వాతే.. మఖానాను తినాలి. కిడ్నీ సమస్యలతో బాధపడేవారికీ.. మఖానా మంచిది కాదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. మూత్రపిండాల సమస్య ఉన్నప్పుడు.. శరీరంలో పొటాషియం స్థాయిలు పెరుగుతాయి. దీర్ఘకాలంలో గుండె సమస్యలకు దారితీస్తుంది. కాబట్టి, కిడ్నీరోగులు 'మఖానా' ముట్టకుంటేనే బెటర్! మఖానా తింటే కొందరిలో జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ఇందులో అధిక మొత్తంలో లభించే ఫైబర్.. కొన్నిసార్లు గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను సృష్టిస్తుంది. అల్సర్, గుండెల్లో మంట, ఇతర జీర్ణ సమస్యలుంటే.. మఖానాను పక్కన పెట్టేయాలి. కొందరిలో 'మఖానా' అలెర్జీలకు దారితీస్తుంది. చర్మంపై దద్దుర్లు, దురద, ఇతర ఇన్‌ఫెక్షన్లు కనిపిస్తాయి. మఖానా తిన్నప్పుడు ఏదైనా అలెర్జీ వచ్చినట్లయితే.. వీటికి దూరంగా ఉండాలి. తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి. మఖానాలో కార్బోహైడ్రేట్లు అధిక మొత్తంలో లభిస్తాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు వీటికి దూరంగా ఉండటమే మంచిది. వైద్యుడి సలహా మేరకు పరిమితంగా తీసుకోవాలి.

# షుగర్ ఉన్నా.. ఈ నాలుగు ఫ్రూట్స్ తినొచ్చు!



సాధారణంగా పండ్లు తియ్యగా ఉంటాయి కాబట్టి, అందులో చక్కెర ఉంటుందని, డయాబెటిస్ ఉన్నవారు తినకూడదని అనుకుంటారు. అయితే కొన్ని పండ్లను మధుమేహులు కూడా నిరభ్యంతరంగా తీసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతూనే, అవసరమైన పోషకాలను అందించే నాలుగు పండ్ల గురించి తెలుసుకుందాం.

ఆహారపు అలవాట్లపై సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలామంది మధుమేహ రోగులు పండ్లకు దూరంగా ఉంటారు. పండ్లలో సహజ సిద్ధమైన చక్కెర ఉంటుందనే భయంతో వాటిని తినడానికి సందేహిస్తారు. కానీ కొన్ని పండ్లు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) కలిగి ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. అటువంటి పండ్లను తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన రీతిలో పోషకాలను పొందవచ్చు.

డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేసే పండ్లు

యాపిల్స్: వీటిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను నెమ్మదించేలా చేస్తుంది, తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధిస్తుంది. యాపిల్స్ తినడం వల్ల కడుపు నిండిన భావన కలిగి, అనవసరమైన స్నాక్స్ తీసుకోవాలనే కోరిక తగ్గుతుంది.

నారింజ: విటమిన్ సి కి గొప్ప వనరు అయిన నారింజలో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా సహాయపడతాయి.

బెర్రీ పండ్లు: స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడటమే కాకుండా, శరీరంలో ఇన్ ఫ్లమేషన్ ను తగ్గించడంలో కూడా దోహదపడతాయి.

కివి ఫ్రూట్స్: కివిలో విటమిన్ సి, విటమిన్ కె, ఫైబర్ సమృద్ధిగా ఉంటాయి. ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

అయితే, మధుమేహులు పండ్లను తీసుకునేటప్పుడు వాటి పరిమాణంపై శ్రద్ధ వహించాలి. ఏవైనా సందేహాలుంటే, మీ వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది. వారు మీ ఆరోగ్య పరిస్థితికి తగిన సలహాలను అందిస్తారు.

# నాన్ వెజ్ తినలేని వారికి వరం ఈ గింజలు.. తరచూ తింటే ఎన్నో లాభాలు..!



మనం ఆరోగ్యంగా ఉండాలంటే కేవలం వ్యాయామం చేయడం మాత్రమే కాదు, ఆరోగ్యకరమైన ఆహారాలను కూడా తినాల్సి ఉంటుంది. కొందరు వ్యాయామం అయితే చేస్తారు కానీ అనారోగ్యకరమైన ఆహారాలను తింటారు. దీంతో వ్యాయామం చేసిన ఫలితం దక్కదు. కనుక ఆరోగ్యంగా ఉండాలంటే ఆహారం కూడా ముఖ్యమే అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక అలాంటి ఆరోగ్యకరమైన శక్తినిచ్చే ఆహారాల్లో రాజ్మా గింజలు కూడా ఒకటి. ఇవి చిక్కుడు జాతికి చెందినవి. చూసేందుకు ముదురు గోధుమ రంగులో అచ్చం కిడ్నీల్లాగే ఉంటాయి.

అందుకనే ఈ గింజలను కిడ్నీ బీన్స్ అని కూడా అంటారు. రాజ్మా గింజలను ఉత్తరాది వారు ఎక్కువగా తింటారు. వీటిల్లో అనేక పోషకాలు ఉంటాయి. ఈ గింజలను తినడం వల్ల శక్తి లభించడమే కాదు, పోషకాలను కూడా పొందవచ్చు. అలాగే పలు వ్యాధులను నయం చేసుకోవచ్చు. రాజ్మాను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధికంగా ప్రోటీన్లు..: రాజ్మా గింజల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా నాన్ వెజ్ తినలేని వారు ఈ గింజలను తింటే ప్రోటీన్లు అధికంగా లభిస్తాయి. దీని వల్ల శరీర కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. కండరాలు నిర్మాణమవుతాయి. కణాలు ఆరోగ్యంగా ఉంటాయి. ఒక కప్పు రాజ్మా గింజలను తింటే చాలు మనకు రోజుకు కావల్సిన ప్రోటీన్లు మొత్తం లభిస్తాయి. అందువల్ల నాన్ వెజ్ తినలేని వారికి రాజ్మా గింజలు ఉత్తమ ఆహారం అని చెప్పవచ్చు. అలాగే శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం అధికంగా చేసే వారు సైతం ఈ గింజలను తినవచ్చు. దీంతో కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు. కండరాలు నిర్మాణమవుతాయి. మళ్లీ ఉత్సాహంగా పనిచేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. చురుగ్గా ఉంటారు. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. నీరసం, అలసట ఉండవు. బద్దకం పోతుంది. బలహీనంగా ఉన్నవారు రాజ్మాను ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

మలబద్ధకానికి చెక్..: ఈ గింజలను తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఇది సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. దీంతో పేగుల్లో మలం కదలికలు సులభతరం అవుతాయి. మలబద్ధకం తగ్గుతుంది. ఈ గింజలు ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తాయి. వీటిని తింటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీని వల్ల తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సులభంగా శోషించుకుంటుంది. రోగ నిరోధక వ్యవస్థ సైతం పటిష్టంగా మారుతుంది. రోగాలు, ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు.

షుగర్ ఉన్నవారికి..: రాజ్మా గింజల గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల ఈ గింజలను తింటే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. పైగా ఈ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక షుగర్ లెవల్స్‌ను తగ్గేందుకు దోహదం చేస్తుంది. రాజ్మాను తింటే శరీరం ఇన్సులిన్‌ను సమర్ధవంతంగా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ గింజల్లో ఫైబర్, పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. రక్త సరఫరా మెరుగు పడేలా చేస్తాయి. రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. అధిక బరువు ఉన్నవారు ఈ గింజలను తింటే త్వరగా బరువు తగ్గుతారు. ఈ గింజల్లో ఉండే క్యాల్షియం ఎముకలను బలంగా మారుస్తుంది. ఇలా రాజ్మా గింజలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# బిసి బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించిన సుడా చైర్మన్

## బాలురతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




కరీంనగర్: ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా తెలుసుకోవడం కోసం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముకరంపుర లోని కళాశాల స్థాయి బిసి బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. బాలురతో కలిసి సహపంక్తి భోజనం చేసిన నరేందర్ రెడ్డి నాణ్యమైన భోజనం అందించే విషయంలోగానీ మెనూ ప్రకారం ఆహారం అందించే విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని వార్డెన్ కు సూచించారు. మద్యాహన్నం ఇవ్వాల్సిన మెనూలో కొన్ని మద్యాహన్నం ఇవ్వకుండా సాయంత్రం ఇస్తున్నామని వార్డెన్ పేర్కొనగా అలా కాకుండా మెనూ ప్రకారం ఎప్పుడు ఏది ఇవ్వాలో అది ఇవ్వాల్సిందే అని నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెస్ ఛార్జీలు పెంచిందని ఎక్కడ కూడా రాజీ పడకుండా మంచి నాణ్యమైన భోజనం అందించాలని నరేందర్ రెడ్డి సూచించారు. సుడా చైర్మన్ ఆకస్మికంగా సందర్శించడంతో సంభందిత సిబ్బంది హడావిడి చేశారు.

# గ్రాడ్యూటీ క్లయిమ్స్ త్వరగా పూర్తి చేసుకోండి

## ఏరియా డీజీఎం పర్సనల్ శ్రీ పి.అరవింద్ రావ్ .

కమాన్ పూర్ . సింగరేణి సంస్థలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొంది వివిధ కారణాలతో గ్రాడ్యూటీ డబ్బులు తీసుకోకుండా పెండింగ్ లో ఉన్న క్లయిమ్స్ ను త్వరగా పూర్తి చేసుకోవాలని ఏరియా డీజీఎం పర్సనల్ శ్రీ పి.అరవింద్ రావ్ ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆర్జీ 2 ఏరియాలో 130 మంది మాజీ ఉద్యోగులు క్వార్టర్ ఖాళీ చేయకుండా, 26 మంది ఎలాంటి సమాచారం లేకుండా గ్రాడ్యూటీ డబ్బులు తీసుకో కుండా ఉన్నారు. కావున వారు ఏదైనా సమస్య ఉంటే త్వరగా పరిష్కరి ంచుకొని గ్రాడ్యూటీ డబ్బులు తీసుకోవాలని వారు తెలిపారు.

# కొబ్బరి నీళ్లు ఎన్ని తాగాలి?



కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మేలని అందరికీ తెలిసిందే. ఎవరికైనా చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా కొబ్బరి నీళ్లు తాగమని సలహా ఇస్తుంటారు. రోగాలతో ఉన్నవాళ్లకే కాదు ఆరోగ్యంగా ఉన్నవాళ్లకూ ఇందులో ఉండే పోషకాలు అవసరమే. అయితే, అధికంగా పోషకాలు ఉండే కొబ్బరి నీళ్లను ఎన్ని తాగాలి? ఎన్నిసార్లు తాగాలో అవగాహన తక్కువే! పరిమితిని మించితే ఔషధం కూడా వికటిస్తుంది. ఎక్కువ మోతాదులో లవణాలు ఉండే కొబ్బరి నీళ్లను పరిమితంగా తాగడమే మేలని చెబుతున్నారు నిపుణులు. కొందరైతే.. కొబ్బరినీళ్లు లీటర్ బాటిల్ కొని గటగటా తాగేస్తుంటారు. ఇంకొందరు రెండుసార్లు విరామం ఇస్తూ లీటర్ పట్టిస్తారు. అన్నేసి కొబ్బరినీళ్లు తాగితే.. కిడ్నీలు, ఇతర అవయవాలపై భారం పడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒకసారి 150-200 మిల్లీలీటర్లు తాగితే సరిపోతుందని సలహా ఇస్తున్నారు. ఆరోగ్యవంతులు వారంలో మూడు నుంచి నాలుగుసార్లు కొబ్బరినీళ్లు తాగొచ్చు. అది కూడా ఉదయం, సాయంత్రాల్లో శారీరక శ్రమ చేసిన తర్వాత లేదా వ్యాయామం ముగించిన తర్వాత కొబ్బరి నీళ్లు తాగడం మేలు! కొబ్బరి నీళ్లలో ఉండే పొటాషియం రక్తపీడనాన్ని నియంత్రణలో ఉంచుతుంది. శరీరానికి కావాల్సిన గ్లూకోజ్‌ను వేగంగా అందిస్తుంది. కాళ్ల తిమ్మిర్లు తగ్గిస్తుంది.

# సినిమా

# మహావతార్ ఎన్ని అద్భుతాలో..?



హొంబలే ప్రొడక్షన్స్ ఏం చేసినా సరే అదో ట్రెండ్ సెట్ అన్నట్టుగా ఉంది. మాస్ యాక్షన్ సినిమాలతో కన్నడ పరిశ్రమ రేంజ్ పెంచిన ప్రొడక్షన్ అది. కె.జి.ఎఫ్ తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టి కన్నడ సినిమా రేంజ్ ని పాన్ ఇండియా లెవెల్ లో అదరగొట్టేలా చేశారు. ఇక యానిమేటెడ్ సినిమాగా మహావతార్ నరసిం హ తో మరో సంచలనం సృష్టించారు. మహవతార్ యానిమేటెడ్ సీరీస్ లను భారీ రేంజ్ లో ప్లాన్ చేశారు హొంబలె బ్యానర్. ఆడియన్స్ ని సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తూ.. అందులో భాగంగానే వచ్చిన మహావతార్ నరసింహ ఆడియన్స్ ని సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. అసలు యానిమేటెడ్ సినిమా ఈ రేంజ్ అద్భుతాలు చేయడం ఈమధ్య కాలంలో జరగలేదు. సినిమా 6 కోట్లతో తీస్తే ఇప్పటికే 30 కోట్ల పైన కలెక్ట్ చేసింది.

ఐతే ఇండియన్ సినిమాలకు కొత్త మార్గదశకాన్ని చూపిస్తుంది మహావతార్ మూవీ. ఎందుకంటే హాలీవుడ్లో చాలా వరకు యానిమేటెడ్ సినిమాలకే భారీ క్రేజ్ ఉంటుంది. అవతార్ లాంటి సినిమాలు ప్రపంచవ్యాప్తంగా అద్భుతాలు సృష్టిస్తున్నాయంటే యానిమేటెడ్ సినిమాల మీద ఆడియన్స్ ఆసక్తి ఏంటన్నది తెలుస్తుంది. డిస్నీ, పిక్సర్ లాంటి సంస్థల నుంచి వచ్చే యానిమేటెడ్ సినిమాలకు మంచి క్రేజ్ ఉంటుంది. ఐతే ఇండియన్ సినిమాల్లో ఈ యానిమేటెడ్ సినిమాలు అంత అద్భుతాలు చేసిన సందర్భాలు తక్కువ. మన దగ్గర యానిమేటెడ్ షోస్ అది కూడా చిల్డ్రెన్ షోస్ చాలా ఫేమస్. కానీ సినిమాలకు వస్తే అవి అంత క్లిక్ అవ్వలేదు.

యానిమేటెడ్ సినిమాలకు డిమాండ్ ఏర్పడేలా.. కానీ మహావతార్ సినిమా చూస్తే ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర కూడా యానిమేటెడ్ సినిమాలకు మంచి డిమాండ్ ఏర్పడేలా ఉంది. మహావతార్ సినిమాలు ఇంకా చాలా రాబోతున్నాయి. సో హొంబలే ఒక పథకం ప్రకారంగానే ఈ సినిమాలను మొదలు పెట్టిందని చెప్పొచ్చు. మహావతార్ సినిమా రికార్డులు ఇంకా కొనసాగుతున్నాయి. సినిమా ఫుల్ రన్ లో మంచి వసూళ్లను రాబట్టేలా ఉంది. ఈ సినిమా ఇంత గొప్ప సక్సెస్ అయ్యింది కాబట్టి ఇక రాబోతున్న నెక్స్ట్ సినిమాల మీద కూడా మరింత ఫోకస్ చేసే ఛాన్స్ ఉంటుంది. ఏది ఏమైనా వెండితెర మీద యానిమేటెడ్ సినిమాల్లో ముఖ్యంగా మన మేకర్స్ చేసిన మహావతార్ చేస్తున్న అద్భుతాలు మాత్రం సంచలనానికి నాంది పలికిందని చెప్పొచ్చు.

# నా కూతురికి మెంటల్ డిజార్డర్..

## ఆమె వలన ప్రమాదం ఉందంటూ కల్పిక తండ్రి స్టేట్‌మెంట్



టాలీవుడ్ నటి కల్పిక గణేష్ ఇటీవల వరుస వివాదాలతో వార్తలలో నిలుస్తున్న విషయం తెలిసిందే. 'జులాయి', 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు', 'యశోద', 'హిట్' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ ఇటీవల తరచూ వివాదాస్పద ఘటనలతో హాట్ టాపిక్ అవుతుంది. గతంలో హైదరాబాద్‌లోని ప్రిజమ్ పబ్‌లో ఆమె ప్రవర్తనపై పెద్ద హంగామా చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అక్కడ పబ్ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించడంతో పాటు, పోలీసుల ఎదుటే బూతులు తిడుతూ రెచ్చిపోయిన వీడియోలు అప్పట్లో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ ఘటనపై పోలీసులు ఆమెపై కేసు కూడా నమోదు చేశారు. రీసెంట్ గా, నగర శివారులోని ఓ రిసార్ట్‌లో కూడా కల్పిక నానా హంగామా సృష్టించింది. రిసార్ట్ మేనేజర్‌తో పాటు సిబ్బందిపై అసభ్యంగా ప్రవర్తించి, వారిపై బూతులు తిడుతూ రచ్చ రచ్చ చేసింది.

ఎందుకు ఆమె ఇలా ప్రవర్తించిందో అర్థంకాక, అక్కడున్నవారు ఆశ్చర్యపోయారు. సిగరెట్ అడిగితే పట్టించుకోలేదని, ప్రశాంతత కోసం అక్కడికి వెళ్లినా ప్రశాంతత దక్కలేదని ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియోలు షేర్ చేస్తూ గట్టిగా స్పందించింది. అయితే నెటిజన్లు ఆమె ప్రవర్తనపై తీవ్రంగా స్పందించారు. "నీకు మానసిక వైద్యం అవసరం" అంటూ కామెంట్లు చేశారు. ఇదే తరుణంలో కల్పిక గణేష్ తండ్రి సంఘవార్ గణేష్ పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనంగా మారింది. తన కుమార్తె మానసిక సమస్యతో బాధపడుతోందని, గతంలో రెండు సార్లు ఆత్మహత్యకు యత్నించిందని, రిహాబిలిటేషన్ సెంటర్‌లో చేర్పించినా అక్కడ ఉండకుండా తిరిగి వచ్చిందని ఫిర్యాదులో తెలిపారు. ఆమె ఇప్పుడు కుటుంబానికి, సమాజానికి హానికరంగా మారిందని అభిప్రాయపడ్డారు. మరోవైపు, కల్పిక గత రెండు సంవత్సరాలుగా మెడిసిన్ తీసుకోవడం మానేయడంతో డిప్రెషన్‌కి లోనైందని, ఇంట్లో తరచూ గొడవలు సృష్టిస్తున్నదని ఆయన తెలిపారు. ఆమెను మళ్లీ రిహాబిలిటేషన్‌కు తరలించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. తండ్రి నుంచి వచ్చిన ఫిర్యాదుతో కల్పిక పరిస్థితిపై నెటిజన్లలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఆమె ప్రవర్తన చూస్తే మానసిక స్థితి క్షీణించినట్టు కనిపిస్తోందని, తక్షణమే వైద్య సహాయం అవసరమని వారు సూచిస్తున్నారు.

# చిరు పాటలకి నిహారికతో స్టెప్పులు వేసిన సుధీర్..







సుడిగాలి సుధీర్ హోస్ట్‌గా ఆహా ఓటీటీలో ప్రసారం అవుతున్న సర్కార్ సీజన్ 5 సక్సెస్ ఫుల్‌గా సాగుతుంది. జూన్ 6న మొదలైన ఈ గేమ్ షో ఇప్పటివరకు మొత్తం ఎనిమిది ఎపిసోడ్లతో ప్రేక్షకులను అలరించగా, తొమ్మిదో ఎపిసోడ్ ఆగస్టు 1 ( ) సాయంత్రం 7 గంటలకు స్ట్రీమింగ్‌కు సిద్ధంగా ఉంది.సుధీర్ ఎనర్జిటిక్ హోస్టింగ్, సెలబ్రిటీల సందడి, ఆట పాటలతో షోకు భారీ రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటికే కామాక్షి భాస్కర్ల, దక్ష నగార్కర్, హర్ష్ రోహన్, కోమలి ప్రసాద్, శ్రీదేవి, వాసంతిక, యాదమ్మ రాజు, గెటప్ శీను, ఆటో రామ్ ప్రసాద్, విజయ్ ఆంటోని, బ్రిగిడా, ప్రియాంక జైన్, సింగర్ సమీరా తదితరులు షోలో పాల్గొని సందడి చేశారు. తొమ్మిదో ఎపిసోడ్ మరింత స్పెషల్ కాబోతోంది. ఈ ఎపిసోడ్‌లో మెగా డాటర్ నిహారిక కొణిదెల , నటుడు నవదీప్, యాంకర్ ప్రదీప్, హీరోయిన్ చాందినీ చౌదరి పాల్గొన్నారు. ఇప్పటికే విడుదలైన ప్రోమోకు ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన లభిస్తోంది. ప్రోమోలో మెగాస్టార్ చిరంజీవి పాటలకు సుధీర్-నిహారికల స్టెప్పులు మెగా ఫ్యాన్స్‌ను ఫిదా చేస్తున్నాయి. నవదీప్ హ్యూమర్, ప్రదీప్ పంచులు, చాలా కాలం తర్వాత సుధీర్-ప్రదీప్ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడం ఈ ఎపిసోడ్‌కు హైలైట్ గా నిలవబోతున్నాయి. దీంతో, ఈ స్పెషల్ ఎపిసోడ్ కోసం ఆహా ఓటీటీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సీజన్‌లో ప్రత్యేకంగా సాధారణ ప్రేక్షకులకు కూడా పాల్గొనే అవకాశాన్ని కల్పించారు. షో సమయంలో ఆహా డిస్‌ప్లేలో కనిపించే..

కోడ్ స్కాన్ చేసి, వారు ఇచ్చిన ప్రశ్నలకు వాట్సాప్ ద్వారా సరైన సమాధానాలు పంపితే , స్పోర్ట్స్ బైక్ లాంటి విలువైన బహుమతులు గెలుచుకునే అవకాశం ఉంది. మరి ఇంకెందుకు ఆలస్యం ఈ రాత్రి 7 గంటలకు 'సర్కార్ సీజన్ 5' మెగా ఎపిసోడ్ మిస్ కాకుండా చూడండి. అద్భుతమైన బహుమతులు పొందండి. కాగా సుడిగాలి సుధీర్ ఇప్పుడు పలు షోలని హోస్ట్ చేస్తూనే మరోవైపు సినిమాలలో అడపాదడపా సందడి చేస్తున్నాడు.

# ఊర్వశి రౌతేలా బ్యాగ్ నుండి రూ.70 లక్షల నగలు కొట్టేసిన దొంగలు



నందమూరి నటసింహం లేటెస్ట్ మూవీ డాకు మహారాజ్ చిత్రంలో దబిడి దిబిడి ఐటమ్ సాంగ్ లో స్టెప్పులతో ఓ ఊపు ఊపేసిన అందాల ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా అందరికి గుర్తుండే ఉంటుంది. ఈ బాలీవుడ్ బ్యూటీకి లండన్‌లో ఓ షాకింగ్ అనుభవం ఎదురైంది. వింబుల్డన్ టోర్నీకి హాజరై భారత్‌కు తిరుగు ప్రయాణంలో ఉన్న ఆమె లగ్జరీ సూట్‌కేస్ గాట్‌విక్ ఎయిర్‌పోర్ట్‌లో మాయం కావడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. ఆ సూట్‌కేస్‌లో సుమారు రూ.70 లక్షల విలువైన ఆభరణాలు ఉన్నట్లు ఊర్వశి తెలిపారు. తన విలువైన వస్తువులు గల్లంతవ్వడాన్ని ఊర్వశి తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకుంటూ, ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్, వింబుల్డన్ అధికారులను ట్యాగ్ చేశారు. ఈ సంఘటనపై ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది నుంచి తగిన సహకారం అందలేదని వాపోయారు. గాట్‌విక్ ఎయిర్‌పోర్ట్ వర్గాల నుంచి ఇప్పటివరకు స్పందన లేకపోవడంతో అభిమానులు, నెటిజన్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఊర్వశి రౌతేలా ఎదుర్కొన్న తొలి చేదు అనుభవం కాదని చెప్పాలి. 2023లో జరిగిన కాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ సమయంలో రూ.45 లక్షల విలువైన చెవిపోగు పోగొట్టుకుంది. అలానే గతంలో ఆమె ఐఫోన్ కూడా చోరీకి గురయ్యిందని స్వయంగా వెల్లడించారు. వరుసగా ఇలా విలువైన వస్తువులు కోల్పోవడం ఆమె అభిమానులను ఆందోళనలోకి నెట్టేస్తోంది. కాగా ఈ నెల ప్రారంభంలో లండన్‌లో జరిగిన వింబుల్డన్ ఛాంపియన్‌షిప్ 2025లో మహిళల సింగిల్స్ ఫైనల్ మ్యాచ్‌కు ఊర్వశి హాజరైంది. ఉర్వశి రౌతేలా ప్రస్తుతం బాలీవుడ్‌తో పాటు తెలుగు పరిశ్రమలోనూ మంచి క్రేజ్‌ను సంపాదించుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి వాల్తేరు వీరయ్య చిత్రంలోని బాస్ పార్టీ పాటతో తెలుగు ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారు. ఆ పాట యూట్యూబ్‌లో మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని ఆమెకు భారీ పాపులారిటీని తీసుకొచ్చింది. ఇక నందమూరి బాలకృష్ణ %–% గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వచ్చిన చిత్రంలో %వా×% జానకి పాత్రలో నటించిన ఊర్వశి, దబిడి దిబిడి పాటలో బాలయ్యతో కలసి స్టెప్పులు వేసి మాస్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆ చిత్రం విజయం సాధించడంతో ఆమెకు నటిగా సరికొత్త అవకాశాలు లభిస్తున్నాయి.ప్రస్తుతం రామ్ పోతినేని నటిస్తోన్న ఆంధ్రా కింగ్ , జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న డ్రాగన్ చిత్రాల్లో కీలక పాత్రలు లేకుంటే స్పెషల్ సాంగ్స్‌లో కనిపించే అవకాశం ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి.

# శివకార్తికేయన్ 'మదరాశి' నుంచి 'సెలవిక కన్నమ్మా' రిలీజ్




తమిళ నటుడు శివకార్తికేయన్ నటిస్తున్న తాజా చిత్రం 'మదరాశి' ఈ సినిమాకు దిగ్గజ దర్శకుడు మురుగదాస్ దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీ లక్ష్మీ మూవీస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'అమరన్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత శివకార్తికేయన్ నుంచి ఈ సినిమా వస్తుండటంతో మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ చిత్రం సెప్టెంబర్ 5, 2025న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. కన్నడ నటి రుక్మిణి కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ చిత్రం నుంచి మేకర్స్ మొదటి సింగిల్ 'సెలవిక కన్నమ్మా' అనే పాటను విడుదల చేశారు. లవ్ ఫెయిల్యూర్‌గా ఈ పాట ఉండబోతుందని లిరిక్స్ చూస్తే అర్థమవుతుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215